Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 150, పేజీలు - 08

మంగళవారం, ఆగష్టు 22, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,,
CHATRINAKA





# రేసు గుర్రాలు రెడీ

- బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితా
- 115 మంది అభ్యర్థులకు టికెట్లు
- 9 మంది సిట్టింగ్‌లకు మెండిచెయ్యి
- రెండు స్థానాల్లో సీఎం కేసీఆర్ పోటీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు రేసుగుర్రాలను ప్రకటించారు గులాబీ దళపతి కేసీఆర్. మ్మొత్తం 115 మందితో తొలి జాబితాను వెల్లడించి ఎన్నికల కదనరంగంలో ముందంజలో నిలిచారు. దాదాపు సిట్టింగ్ ఎమ్మెల్యేలకే తిరిగి సీట్లు కేటాయించారు. ఈ సారి సీఎం కేసీఆర్ గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నుంచి కూడా పోటీ చేస్తుండగా ఎప్పటిలాగే సిద్దిపేట నుంచి హరీశ్ రావు, సిరిసిల్ల నుంచి కేటీఆర్ పోటీ చేయనున్నారు. బోథ్, స్టేషన్ ఘన్‌పూర్, ఖానాపూర్, ఆసిఫాబాద్, వైరా, కామారెడ్డి, ఉప్పల్, వేములవాడ, కోరట్ల ( విద్యాసాగర్

6లో

## కన్నడనాట మరో
# రాజకీయ తుఫాను.?

- బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి పలువురు ఎమ్మెల్యేలు
- ఆపరేషన్ హస్తంపై కర్ణాటకలో జోరుగా ప్రచారం
- బీజేపీ నేత వ్యాఖ్యలకు డీకే శివకుమార్ కౌంటర్



**బెంగుళూరు (ప్రశ్న న్యూస్)** కర్ణాటకలో 'ఆపరేషన్ హస్తం'పై ఊహాగానాల నడుమ గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన కొంత మంది ఎమ్మెల్యేలు తిరిగి సొంతగూటికి చేరుకుంటారని జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎస్టీ సోమశేఖర్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో ఆదివారం భేటీ అయ్యారు. సీఎం సిద్ధూను కేవలం తన నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల కోసమే కలిసినట్టు యశ్వంతపూర్ ఎమ్మెల్యే సోమశేఖర్ వెల్లడించారు. సిద్ధరామయ్యతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య లేఅవుట్‌లో మెటర్నిటీ హాస్పిటల్, కెంగేరి శాటిలైట్ టౌన్‌లో ఫ్లైఓవర్ పనులు గురించి ముఖ్యమంత్రితో చర్చించినట్టు

6లో

## కేసీఆర్ ఓటమిని
# ఒప్పుకున్నట్లే

- మాకు సంపూర్ణ నమ్మకం కలిగింది



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా విడుదల చేశాక, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే గెలుస్తుందనే సంపూర్ణ విశ్వాసం తమలో కలిగిందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు చోట్ల పోటీ చేయడాన్ని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

6లో

## ప్రభుత్వ ఉద్యోగులకు
# సీఎం జగన్ గుడ్‌న్యూస్

- ఏపీ ఎన్జీవో 21 రాష్ట్ర మహాసభలు
- అతిథిగా హాజరైన సీఎం జగన్
- ఉద్యోగులపై వరాల జల్లు
- జీపీఎస్‌పై ఒకట్రెండు రోజుల్లో ఆర్డినెన్స్
- నెల మొదటి వారంలోనే ఉద్యోగులకు జీతాలు




**అమరావతి (ప్రశ్న న్యూస్)** గతంలో ఎప్పుడూ లేని సంస్కరణలు అమలు చేస్తూనే ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్నామని సీఎం జగన్ అభిప్రాయపడ్డారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏపీఎన్జీవో 21 వ రాష్ట్ర మహా సభల్లో ప్రారంభోపాన్యాసం చేశారు జగన్. ఏపీ ఎన్జీవో సంఘ

6లో

## తెలంగాణలో 3.06 కోట్ల
# మంది ఓటర్లు

- తెలంగాణలో 3,06,42,333 కోట్ల ఓటర్లు ఉన్నట్లు తెలిపిన ఎన్నికల సంఘం
- 1.53 కోట్ల మంది పురుషులు, 1.52 కోట్ల మంది మహిళా ఓటర్లు
- హైదరాబాద్‌లో చార్మినార్‌లో అత్యల్పంగా 2.16 లక్షల ఓటర్లు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మొత్తం ఓటర్ల సంఖ్య 3.06 కోట్లకు చేరుకున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. రెండో ప్రత్యేక సవరణకు సంబంధించి ఓటర్ల డ్రాఫ్ట్ జాబితాను సోమవారం ప్రకటించింది.

6లో

## చంద్రయాన్-2 ఆర్బిటర్‌తో
### చంద్రయాన్-3 ల్యాండర్
# అనుసంధానం

- 'వెల్కమ్ బడ్డీ' అంటూ సందేశం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** యావత్ ప్రపంచం ఆగస్టు 23 కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. చంద్రుడి రహస్యాలను ఛేదించేందుకు ప్రయోగించిన 'చంద్రయాన్-3' ప్రయోగం ప్రస్తుతం కీలక దశకు చేరుకుంది. చంద్రుడిపై అడుగుపెట్టే ఘడియలు దగ్గరపడుతున్నా కొద్దీ మరింత ఆసక్తి పెరగుతోంది. చంద్రుడిపై నమూనాలను సేకరించేందుకు ప్రయోగించిన విక్రమ్ ల్యాండర్ చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండ్ కావాలని అంతా కోరుకుంటున్నారు. మరీ ముఖ్యంగా రష్యా ప్రయోగించిన 'లూనా-25' ప్రయోగం విఫలం కావడంతో చంద్రయాన్-3పై అందరి దృష్టిపడింది. ల్యాండింగ్ కనుక విజయవంతమైతే అంతరిక్ష చరిత్రలో భారత్ సరికొత్త రికార్డు నిలిపిన దేశంగా మారనుంది.ఇస్రో చేపట్టిన ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-3 ల్యాండర్ మాడ్యూల్ చందమామకు మరింత చేరువైంది. ప్రొపల్షన్ మాడ్యుల్ నుంచి ఇప్పటికే విడిపోయిన విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ ప్రస్తుతం చంద్రుడి చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. ఈ క్రమంలో ఇస్రో సోమవారం (ఆగస్టు 21) కీలక ప్రకటన చేసింది. 2019 జులై 22న ఇస్రో చంద్రయాన్-2 ఆర్బిటర్‌ను ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ ఆర్బిటర్ ప్రస్తుతం చంద్రుడి చుట్టూ కక్ష్యలో పరిభ్రమిస్తోన్నంది. ఈ ఆర్బిటర్‌తో చంద్రయాన్-3కి చెందిన ల్యాండర్ మాడ్యుల్‌ను విజయవంతంగా అనుసంధానించినట్లు

6లో

## జగన్ ప్రభుత్వంపై
# బండి సంజయ్ విమర్శలు

- టీటీడీ ఛైర్మన్ కు పుష్ప సినిమా చూపించాలంటూ చురకలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో వైసీపీ సర్కార్ పై తెలంగాణ బీజేపీ నేత, ఏపీ వ్యవహారాల ఇన్ ఛార్జ్ కూడా అయిన బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అలాగే తమ పార్టీ మిత్రపక్షం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ప్రశంసల జల్లు కురిపించారు.బీజేపీ ఓటర్ చేతన్ మహాభియాన్ కార్యక్రమంలో వర్చువల్ గా ప్రసంగించిన బండి సంజయ్ ఏపీలో రాజకీయ పార్టీలపై తొలిసారి కీలక వ్యాఖ్యలు చేశారు.

### తెలుగు రాష్ట్రాల రాజకీయాలపై బండి

మందుబాబులను సైతం తాకట్టు పెట్టి అప్పులు చేస్తున్న రాష్ట్రం అంధ్రప్రదేశ్ అని బీజేపీ ఎంపీ బండి సంజయ్ అన్నారు. జగన్ సర్కార్ పాలన ఈ తరహాలో ఉందని ఎద్దేవా చేశారు. మద్యపాన నిషేధం అమలు చేస్తామని

6లో

## కవితక్కా.. మన పార్టీలో
# మహిళా సాధికారత ఏది.?

- గెలుపే ముఖ్యం - మహిళాసాధికారత ప్రకటనలకే పరిమితం
- కవితక్కా ఎక్కడ నీ పోరాటం.?
- అపదోస్తేనే మహిళా బిల్లు,మహిళా సాధికారత గుర్తుకు వస్తాయా.?
- 119 సీట్లలో 33 శాతం అంటే 40 సీట్ల మహిలలకు చెందాలిగా
- మరీ 6 తోనే సరిపెడితే ఎక్కడున్నావు అక్క
- అంటే ఇప్పటంతలో ఈడి దూకుడు అరెస్టులు అలజడి లేదన్నమాట
- మీ పార్టీలో నీతండ్రిని ఒప్పించలేని నీవు ప్రపంచాన్ని ఏకం చేస్తావా.?
- బీఆర్ఎస్ పార్టీలో మహిళలకు ప్రాధాన్యత ఏది.?
- గత ఎన్నికల్లో కూడా మహిళలకు దక్కని ప్రాధాన్యత

7లో



# కేసీఆర్‌కు దమ్ముంటే.?

- కేసీఆర్ కు ఓడిపోతారనే భయమా..?
- గజ్వేల్ ఓటర్లు తరిమేస్తారని దొరకు అర్థమైందా.?
- సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరిన వైఎస్ షర్మిల
- గజ్వేల్ పోటీ అంశంపై ఘాటు వ్యాఖ్యలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** స్వయానా ముఖ్యమంత్రికే సొంత నియోజకవర్గంలో గెలుస్తాననే దమ్ము లేకపోవడం కేసీఆర్ పదేళ్ల పాలనకు నిదర్శనం అంటూ వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు కురిపించారు. 'గజ్వేల్ ఓటర్లు తన్ని తరిమేస్తారని దొరకు బాగా అర్థమైనట్టుంది. అందుకే, ముందు జాగ్రత్తగా రెండో స్థానం నుంచి పోటీ చేస్తున్నారు' అంటూ ఆమె ట్వీట్ చేశారు.

6లో

## నా మీటింగ్‌లో కూర్చున్న వ్యక్తిని
# తీసుకెళ్లి ఎమ్మెల్సీ ఇచ్చారు

- గన్నవరం నియోజకవర్గంలో లోకేశ్ యువగళం పాదయాత్ర
- నిడమానూరు క్యాంప్ సైట్ లో బీసీలతో ముఖాముఖి
- చేతివృత్తిదారుల ప్రదర్శనను తిలకించిన లోకేశ్
- హెచ్ సీఎల్ కంపెనీ వద్ద సెల్ఫీ ఛాలెంజ్

6లో



# వ్యాపారం పేరిట మోసం చేయడంలో ఆ కుటుంబం టాప్

**వ్యాపార భాగస్వామ్యం పేరిట ఘరానా మోసం**

**పాల్వంచకు చెందిన పలువురిపై పఠాన్ చెరులో కేసు నమోదు**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కు చెందిన వేమూరి వెంకట సత్యన్ తో పాటు మరికొందరిపై పఠాన్ చెరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. పాల్వంచలో వెంకట సాయి ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్) వ్యాపారం చేసే వేమూరి కుటుంబికులు వ్యాపార విస్తరణలో భాగంగా వివిఎస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ సప్లయర్స్ పేరుతో పఠాన్ చెరు లో చేయబోయే వ్యాపారంలో భాగస్వామ్యం పేరిట చల్లా అనిరుద్ర రెడ్డి తో 95 లక్షలు పెట్టుబడి పెట్టించారు. అయితే 95 లక్షలు పెట్టుబడి పెట్టిన తనకు తెలియకుండా వ్యాపారంలో మార్పులు చేసి వాటి వివరాలు కూడ చెప్పకుండా మోసం చేసారని చల్లా అనిరుద్ర రెడ్డి ఫిర్యాదు మేరకు పఠాన్ చెరు పోలీసులు వేమూరి వెంకట సత్యన్, వేమూరి బాల వెంకట లక్ష్మి, వేమూరి ఏడుకొండలు రామ్, వేమూరి శ్రీ చందన ఏ గడిరెడ్డి శ్రీ చందన లపై 420, 323, 324, 506, ఆర్ డబ్ల్యూ 34 ఐపిసి సహా పలు సెక్షన్ ల కింద కేసులు నమోదు చేశారు. కాగా వీరు గతంలో కూడ ఇలానే వ్యాపార భాగస్వామ్యం పేరుతో కొందరిని మోసం చేసిన ఘటనలపై కోర్ట్ లో కేసులు నడుస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

## పుట్ట మధు గెలుపు కోసం దేవాలయంలో మహిళల పూజలు



మంథని( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ రాబోయే శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలవాలని రెండవ రోజు శ్రీ గౌతమేశ్వర ఆలయంలో మాజీ ఉపసర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.వారి వెంట 11వ వార్డ్ కౌన్సిలర్ వికె రవి, గౌతమేశ్వర దేవాలయం అద్యక్షులు మేడగోని రాజమౌళి గౌడ్, మహిళా నాయకురాల్లు బుద్దార్థి రాణి, ఆరెపల్లి తిరుమల తదితరులు పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్ నాయకుల సంబరాలు



జగిత్యాల రూరల్ (ప్రశ్న న్యూస్) జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే గా ప్రస్తుత ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కి మరొకసారి అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలుపుతూ జగిత్యాల నియోజకవర్గంలోని తిప్పన్నపేట గ్రామ యువకులు బాణా సంచాతో సంబరాలు జరిపిన జగిత్యాల బి అర్ ఎస్ నాయకులు.

# ఎమ్మెల్యే ప్రవాస్ యోజన




జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే ప్రభాస్ యోజన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల్ అసెంబ్లీ స్థాయి సమావేశంలో కర్ణాటక ఎమ్మెల్సీ బి.జి.పాటిల్ తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ బోగ.శ్రావణి ఈ కార్యక్రమంలో , బిజెపి నాయకులు , మండల మరియు పట్టణ అధ్యక్షులు, మోర్చాల అధ్యక్షులు ,మరియు జిల్లా మండల పదాధికారులు మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల ముసాయిదాపై ఆర్డిఓ కార్యాలయంలో సమావేశం



మంథని( ప్రశ్న న్యూస్)సోమవారం మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నియోజకవర్గస్థాయి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నియోజకవర్గ 10 మండలాల తహసీల్దారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముసాయిదా ఓటర్ల జాబితాను సంబంధిత మండల తాసిల్దారులకు అందజేసి వారి ద్వారా సంబంధిత బిఎల్ఓ కు బిఎల్ఓ పరిధిలోగల గ్రామపంచాయతీ/ పోలింగ్ కేంద్రం నందు పబ్లిష్ చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, 10 మండలాల తాసిల్దారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ విప్,శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీని సీఎం కేసీఆర్ మొదటి లిస్టులోనే ఆయన పేరును ప్రకటించిన నేపథ్యంలో శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు గాంధీ నివాసానికి వెళ్లి ఆయనకు శాలువాతో సన్మానించి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,భూమేష్,ప్రణయ్ ముదిరాజ్, సాద నరేష్,తదితరులు ఉన్నారు.

# మంథని బిఆర్ఎస్ అభ్యర్థిగా పుట్ట మధుకర్

**పట్టు పట్టి టికెట్ సాధించిన పుట్ట**

**ఇన్నాళ్ల అనుమానాలకు తెరదించిన అధిష్టానం**

**ఇక ప్రజాక్షేత్రంలోకి పుట్ట మధుకర్**

**మంథని బిఆర్ఎస్ శ్రేణుల్లో ఆనందోత్సవాలు**

**టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్న కార్యకర్తలు**



, మంథని( ప్రశ్న న్యూస్ ) సోమవారం ప్రగతి భవన్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రకటించిన 115 మంది అభ్యర్థుల జాబితాలో పెద్దపల్లి జెడ్పి చైర్మన్, మంథని బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పుట్ట మధుకర్ కు చోటు దక్కింది. దీంతో ఇన్నాళ్లు కార్యకర్తల్లో చోటు చేసుకున్న సస్పెన్షన్ కు తెరదించినట్లు అయింది. టికెట్ విషయంలో అనుమానాలు పటాపంచలు కావడంతో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. బహుజనవాదంతో ప్రజలను చైతన్యవంతం చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగిన పుట్ట మధుకు పార్టీ అధిష్టానం తగిన గుర్తింపును ఇచ్చింది. నియోజకవర్గ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో బలంగా ఉన్న టిఆర్ఎస్ క్యాడర్ ఈసారి పుట్ట మధును గెలిపించుకోవాలని కృత నిశ్చయంతో ఉన్నారు. మారుమూల ప్రాంతాల నుండి పారిశ్రామిక ప్రాంతం వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు ముందు చూపుతో చేసిన పుట్ట మధుకు పార్టీలో గట్టిపట్టు ఉన్నది. టిఆర్ఎస్ లో పుట్ట మధుకర్ స్థాయి నాయకుడు లేకపోవడంతో జడ్పీ చైర్మన్ గా కొనసాగుతున్న పుట్ట మధుకర్ నే తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. మంథని నియోజకవర్గ కేంద్రంలో ఎంపీపీగా జడ్పిటిసిగా, ఎమ్మెల్యేగా ప్రజల మన్ననలు చూరగొన్న పుట్ట మధు అనూహ్య పరిణామాల్లో 2018లో ఓటమిపాలయ్యారు. అయినా పార్టీ అధిష్టానం పుట్ట మధుకర్ సేవలు మంథని నియోజకవర్గానికి అవసరమని గుర్తించి పెద్దపల్లి జెడ్పి చైర్మన్ గా అవకాశం కల్పించింది. మారుమూల ప్రాంతాల్లో రోడ్డు రవాణా సౌకర్యం వాగులపై, మానేరుపై వంతెనల నిర్మాణం పుట్ట మధుకు గుర్తింపు తెచ్చిపెట్టాయి. మంథని అభివృద్ధికి ఆహారహం కృషిచేసిన పుట్ట మధు మంథని నియోజక వర్గాన్ని ఇంకా అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ 40 ఏళ్ల అభివృద్ధి, టిఆర్ఎస్ నాలుగేళ్ల అభివృద్ధిని బేరీజు వేసుకొని చూడాలని ప్రతి వేదిక నుండి ప్రజలను కోరుతున్నారు. మారుమూల ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బహుజనులకు రాజ్యాధికారం వచ్చి పాలకులు అయితే అడుగు, బడుగు, బలహీన, అట్టడుగు వర్గాలకు ఎలాంటి ఫలాలు దక్కుతాయో ఆలోచించమంటున్నారు. ఈ మధ్యకాలంలో టికెట్ విషయంలో కొంత గందరగోళం జరిగినా అలాంటిది ఏమీ లేదని అధిష్టానం ప్రకటించిన జాబితాలో పుట్ట మధు అభ్యర్థిత్వని ఖరారు చేయడంతో అనుమానాలు పటాపంచలు అయిపోయాయి. ఇక ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రచారం చేసి ప్రజల ఆధారాభిమానాలు చూరగొని విజయం వైపు ప్రయాణించడమే మిగిలి ఉంది. రాబోయే మూడు నెలలు పుట్ట మధుకు అగ్నిపరీక్షలా తయారయింది. ప్రజల తీర్పు కొరకు తన అభివృద్ధి ప్రణాళికను ప్రచారం చేస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగి విజయం వైపు అడుగులు వేస్తారని ఆశిద్దాం.

## పుట్ట మధు గెలుపే లక్ష్యంగా ముందడుగు వేయాలే

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్**



మంథని( ప్రశ్న న్యూస్ ) ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో గ్రామస్థాయిలో ప్రతీ కార్యకర్త అప్రమత్తమై కష్టపడి పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధించుకోవచ్చని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడుఏగోళపు శంకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంథని మండలం అక్కెపల్లి గ్రామానికి చెందిన వీరవేన రాజేశ్వరికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.12వేల చెక్కును జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామశాఖ అధ్యక్షులే కీలకమని, గ్రామంలోని కార్యకర్తలను సమిష్టిగా పనిచేస్తేనే ఎన్నికల్లో మంచి ఫలితం కన్పిస్తుందన్నారు. మంథని ప్రాంతం అభివృద్ధితోపాటు ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం, పుట్ట లింగమ్మ ట్రస్టుద్వారా అనేక సేవలు అందించిన చరిత్ర జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కే దక్కుతుందని, ఈ క్రమంలో రాబోయే ఎన్నికల్లో పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యంగా ముందడుగు వేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ ఫలాలు, ట్రస్టు ద్వారా సేవలు అందని గడప లేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, ఈ విషయాన్ని ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలని, ప్రతి పక్షాల మాయమాటలు, అసత్య ప్రచారాలను నమ్మకూడదని ప్రజల్లో చైతన్యం పెంచాలని ఆయన ఈసందర్బంగా సూచనలు చేశారు. గత ప్రభుత్వాల హయాంలో ఏ పేదవాడికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందలేదని, మంథని ఎమ్మెల్యేగా పుట్ట మదూకర్ అయిన తర్వాతనే పేదోడికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందిందని, పేదవర్గాల ఆర్థిక స్థితి గతులు తెలిసిన నాయకుడిగా ఎన్నోసేవలు అందించారని ఆయన గుర్తు చేశారు. పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యం అనే ఏకైక లక్ష్యం ప్రతి కార్యకర్త గుండెల్లో ఉండాలని, ఈ దిశగానే పనిచేయాలని ఆయన ఈ సందర్బంగా స్పష్టం చేశారు.

## శ్రీశైల క్షేత్రం లో నిత్య అన్నదాన వితరణ కు రూ, లక్ష విరాళం

**దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు**



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదానికి, కర్నూల్ వాస్తవ్యులు బి. హరికుమర్ రెడ్డి 1,00,000/ ఆలయ పర్యవేక్షకులు టీ. హిమబిందు కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు.

## పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు



జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లాటరీ ద్వారా అత్యంత పారదర్శకంగా జరిగింది. జిల్లాలోని మొత్తం 2636 దరఖాస్తులు రాగా మొత్తం 71 మద్యం దుకాణాలకు లాటరీ ద్వారా షాపులను కేటాయిస్తున్నట్లు కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలియజేశారు. నూతన షాపులను డిసెంబరు ఒకటి నుండి అమ్మకానికి ఇస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీధర్, పలువురు ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు టికెట్ ఖరారు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు రాబోయే ఎన్నికల లో పోటీ చేయడానికి మన రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవన్న కి టికెట్ ఖరారు కావడంతో ధర్పల్లిలో ధర్పల్లి మండల్ చెందిన ప్రతి టిఆర్ఎస్ కార్యకర్త పాల్గొని ఆనంద ఉత్సవాల మధ్య పటాకులు పేలుస్తూ సంబరాలు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ చేసింది అభివృద్ధి చాలా ఉంది దానికంటే ఇంకా చేయాల్సిన అభివృద్ధి ఎంతో ఉంది అని ఆ భగవంతుడే కెసిఆర్ రూపంలో దిగివచ్చి గోవర్ధన్ అన్నకు టికెట్ ఖరారు చేయబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కొండ శేఖర్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ సంబంధించిన ప్రతి ఒక్కరు సంబరాల్లో పాల్గొని బాజిరెడ్డి గోవర్ధన్ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ లోకి భారీగా చేరికలు



జగిత్యాల (ప్రశ్న న్యూస్) తెలంగాణా ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ ,అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై రాయికల్ పట్టణ మరియు మండలంలోని కొత్తపేట, వీరపూర్ , ఇటిక్యాల, కుమ్మరిపల్లి, రామాజీ పేట గ్రామాల నుండి రాయికల్ మున్సిపల్ కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి మరియు వివిధ పార్టీల నుండి 200 మంది యువకులు పట్టణంలోని ఒడ్డిర కాలని నుండి జగిత్యాల్ శాసనసభ సభ్యులు సంజయ్ కుమార్ ని భారీ బైక్ ర్యాలితో స్వాగతం పలుకుతూ శివాజీ మహరాజ్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. తర్వాత .200 మంది యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .రానున్న సార్వత్రిక ఎన్నికల్లో డా? సంజయ్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించు కుంటామని పార్టీలో చేరిన యువత అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు , ఎంపీపీ సంధ్య రాణి సురేందర్ నాయక్ , జెడ్పిటిసి జాదవ్ అశ్విని , స్థానిక కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు మరియు మండల బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రాష్టంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ దే హ్యాట్రిక్ విజయం

- రాష్టంలో మళ్ళీ బీర్ఎస్ పార్టీ దే హైట్రిక్ విజయం
- శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం
- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తన పై నమ్మకం ఉంచి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా మళ్ళీ నన్ను ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ లకు ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ..నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యత తో రెట్టింపు ఉత్సహంతో పనిచేసి ముచ్చటగా మూడో సారి భారీ మెజారిటీతో గెలిచి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెట్టడానికి నా వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు.నా వెన్నంటి నిలిచిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పొరేటర్లకు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులకు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,వార్డ్ మెంబర్లకు, ఏరియా కమిటీ ప్రతినిధులకు, ఉద్యమకారులకు,పాత్రికేయ మిత్రులకు,అభిమానులకు, శ్రేయభిలాషులకు,కాలనీల అసోసియేషన్ సభ్యులకు, కాలనీ వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గాంధీని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

**-బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిందం శ్రీకాంత్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) సీఎం కేసీఆర్ ఎన్నికల జాబితాలో ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ పేరును మొదటి లిస్టులోనే ప్రకటించడంతో హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేలా కృషి చేస్తున్న నాయకులు గాంధీ అన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి జరగాలంటే గాంధీని ఎమ్మెల్యేగా గెలుపుకించుకోవాలని నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సాద రమేష్, నర్సింగరావు,విష్ణు,ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# సమర సన్నాహాలు

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎట్టకేలకు ప్రతిపక్ష పార్టీ సొంత గూటిలో సర్దుబాట్లతో సమరానికి సన్నద్ధమవుతున్నట్టుంది. పది నెలల నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆదివారం నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన తీరు చూస్తే అదే అనిపిస్తుంది. నిరుడు జాతీయ అధ్యక్షుడైన మల్లికార్జున ఖర్గే ఆచితూచి వ్యవహరిస్తూ, ఇన్నాళ్ళకు పార్టీలో అత్యున్నత విధాన నిర్ణాయక మండలి అయిన 'కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ' (సీడబ్ల్యూసీ)ని పునర్వ్యవస్థీకరించారు. సరికొత్త సీడబ్ల్యూసీపై గాంధీ కుటుంబ ముద్ర సుస్పష్టం.

అయితే, ఒకపక్క విశ్వాసపాత్రులైన పాత కాపుల్ని కదిలించకుండానే, మరోపక్క కొత్త వారికీ, భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసేవారికీ, వివిధ సామాజిక వర్గాలకూ స్థానం కల్పించారు. ఇలా పార్టీలో నవనవోత్సాహాన్ని నింపేందుకు ప్రయత్నించడం స్వాగతనీయం. సోనియా కుటుంబానికి వీరవిధేయుడైనప్పటికీ, కేవలం డూడూబసవన్నలా ఖర్గే ఉండిపోలేదు. కొత్త కార్యవర్గంలో గాంధీ శిబిరం వారితో పాటు తన సొంత శిబిరం వారికీ చోటిచ్చారు. వివిధ సామాజిక వర్గాలకు చోటిస్తూ సమ తూకం సాధించడంతో ఈ కొత్త కార్యవర్గం రానున్న ఎన్నికల టీమ్ అని అర్థమవుతోంది.

సోనియా అధ్యక్ష కాలంలోని 2020 సెప్టెంబర్ తర్వాత సీడబ్ల్యూసీ ప్రక్షాళన మళ్ళీ జరగడం ఇప్పుడే! అనేక విడతల చర్చల తర్వాత కొత్త కమిటీ కొలువు తీరింది. 39 మంది శాశ్వత సభ్యులు, 18 మంది శాశ్వత ఆహ్వానితులు, 14 మంది రాష్ట్ర ఇన్%--%ఛార్జ్‌లు, నలుగురు సంస్థాగత ఇన్%--%ఛార్జ్‌లు, మరో 9 మంది ప్రత్యేక ఆహ్వానితులు %--% ఇలా మొత్తం 84 మంది సభ్యులతో మునుపెన్నడూ లేనంతటి అతి పెద్ద సీడబ్ల్యూసీ ఇది. పాత, కొత్తల మేలు కలయికగా ఏర్పాటైన వర్కింగ్ కమిటీలో ప్రజా స్వామ్య స్ఫూర్తిని పెంచడం హర్షణీయం.

రాజస్థాన్‌లో సొంత పార్టీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి 2020లో పార్టీ రాష్ట్ర అధ్యక్షపదవి, ఉప ముఖ్యమంత్రి పదవి పోగొట్టుకున్న సచిన్ పైలట్‌కు కార్యవర్గంలో స్థానమివ్వడం, అలాగే నిరుడు పార్టీ అంతర్గత ఎన్నికల్లో అధ్యక్ష పీఠానికి ఖర్గేతో పోటీపడిన శశి థరూర్‌కు సైతం చోటివ్వడం ఆశ్చర్యకరమే. అలాగే, పార్టీకి సోనియా నాయకత్వాన్ని ప్రశ్నించిన జి%--%23 బృందంలోని అసమ్మతి నేతల్లో భాగమైన ఆనంద్ శర్మ, ముకుల్ వాస్నిక్‌లను సైతం కొత్త సభ్యులుగా తీసుకోవడం గమనార్హం. ఇది అవసరమైన రాజకీయ చాణక్యమే.

విభిన్న స్వరాలు వినిపించేవారిని సైతం విధాన నిర్ణయాలు తీసుకొనే వేదికలో భాగస్వాముల్ని చేయడం అంతర్గత ప్రజాస్వామ్యానికి సూచిక. 138 ఏళ్ళ సుదీర్ఘ చరిత్ర గల ఒక పార్టీ సమకాలీన చైతన్యశీల ప్రస్థానానికీ, పురోగతికీ దీర్ఘకాలంలో అది కీలకం కూడా! ముఖ్యంగా ఈ ఏడాది చివరి కల్లా మిజోరమ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికలున్న వేళ ఆ ప్రాంతాలకూ ప్రాముఖ్యం, ప్రాతినిధ్యం ఇస్తూ ఈ పునర్వ్యవస్థీకరణ సాగడం గమనార్హం.

ఎన్నికలున్న రాజస్థాన్‌లో అసమ్మతి నేత సచిన్ పైలట్‌కూ, అలాగే ఛత్తీస్‌గఢ్‌లో బలమైన ఫ్యాక్షన్ నాయకుడూ, ఓబీసీ అయిన మంత్రి తామ్రధ్వజ్ సాహూకూ పార్టీ అత్యున్నత వేదికలో చోటివ్వడం తక్షణ ప్రయోజ నాలకు తప్పక పనికొస్తుంది.


అలా చూస్తే, ఆలస్యమైనా ఖర్గే ఆలోచించి పావులు కదిపారనుకోవాలి. గత కమిటీలో ఒక్క ఓబీసీయే ఉంటే, ఈసారి ఆరుగురికి స్థానం దక్కడం, 9 మంది ఎస్సీలకూ, ఒక గిరిజన నేతకూ సీటివ్వడం... ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కూ, సామాజిక న్యాయానికీ కట్టుబడి ఉన్నామనే భావన కలిగించడానికీ కాంగ్రెస్‌కు ఉపకరిస్తుంది. అయితే, 15 మంది స్త్రీలకు స్థానం కల్పించినా, మహిళా సాధికారత మంత్రం పఠిస్తున్న పార్టీ ఈ సంఖ్యను మరింత పెంచుకోవడం అవసరం.

నిజానికి, సీడబ్ల్యూసీలో 50 ఏళ్ళ లోపు వారు 50 శాతమైనా ఉండాలన్నది లక్ష్యమని కాంగ్రెస్ కొంతకాలంగా చెబుతోంది. గత ఏడాది మేలో ఉదయ్‌పూర్‌లో జరిగిన చింతన్ శిబిర్‌లో, ఈ ఏడాది ఫిబ్రవరిలో రాయ్‌పూర్‌లో సాగిన పార్టీ ప్లీనరీలో ఆ మేరకు సంకల్పం కూడా చెప్పుకుంది.

తాజా పునర్వ్యవస్థీకరణ ఆ లక్ష్యాన్ని చేరుకోలేదు. అయితే, పవన్ ఖేరా, సుప్రియా శ్రీనతే లాంటి యువ నాయకత్వాన్ని సైతం ప్రత్యేక ఆహ్వానితులుగా చేర్చడం పార్టీకి కొత్త రక్తాన్ని ఎక్కించే ప్రయత్నంగా భావించవచ్చు.

# అత్తివరద దర్శనం ..40ఏళ్లకోసారే ఎందుకంటే?





తమిళనాడులోని కాంచీపురం..! ఆలయాల నగరంగా ప్రసిద్ధి పొందిన పుణ్యప్రదేశం. వెయ్యికి పైగా దేవాలయాలున్న ఆధ్యాత్మిక ప్రాంతం. నిత్యం వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. సాధారణంగానే సందడిగా కనిపించే కంచి...ఇప్పుడు మరింత కళ సంతరించుకుంది. భక్తుల సంఖ్య .. వేలు దాటి లక్షలకు చేరింది. కారణం.. దివ్య మంగళ స్వరూపమైన అత్తివరదరాజ స్వామి విగ్రహం...జలం వీడి జనంలోకి రావటమే..! 40 ఏళ్లకోసారి మాత్రమే కనిపించే ఈ అరుదైన దృశ్యం చూసేందుకు... భక్తులు దేశ నలుమూలల నుంచి కంచికి వరస కట్టారు. జీవితంలో ఒక్కసారైనా స్వామివారి తేజోమయమైన రూపం చూడాలని.. వేయి కళ్లతో నిరీక్షించిన వారంతా ఆలయానికి పోటెత్తారు. సినీ ప్రముఖులు, రాజకీయ నేతలు స్వామివారిని దర్శించుకుని తరించారు.

భక్తులకు వరాలు ఇవ్వడానికి దేవుడు దిగి వచ్చిన కథలు మనం విన్నాం. కానీ ఈయన చాలా ప్రత్యేకం. 40 ఏళ్ల ఎదురు చూపులకు తెర దించాడు. నీటి నుంచి పైకి వచ్చి మరీ అనుగ్రహిస్తున్నాడు. తమిళుల ఆరాధ్య దైవంగా, కోరిన కోర్కెలు తీర్చే దైవంగా కాంచీపురంలో కొలువైన వరదరాజ పెరుమాళ్ కథ ఇది.

**అంచనాలకు మించి పోటెత్తిన భక్తజనం :** వైకుంఠనాథుడైన శ్రీ మహావిష్ణువు చిద్విలాస మూర్తిగా వరాలనొసిగే వరదరాజ పెరుమాళ్ల ఆలయం మరోసారి అరుదైన ప్రదర్శనకు వేదికైంది. 40 సంవత్సరాలకు కేవలం 48 రోజులు మాత్రమే దర్శనమిచ్చే అనంతశయన మూర్తి దివ్య మంగళ విగ్రహం అత్తివరదరాజ స్వామిగా భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఈ తొమ్మిది అడుగుల దివ్య స్వరూపం తిలకించేందుకు రోజూ లక్షలాదిమంది తరలి వస్తున్నారు. జులై 1న ప్రారంభమైన అత్తివరదర్ వేడుకలు ఆగస్టు 17న ముగియనున్నాయి. దేశంలో జరిగే వివిధ ఉత్సవాలకు ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. అదే విధంగా ఆలయ కోనేటి గర్భంలో ఉండే స్వామి విగ్రహం 40 ఏళ్ల తర్వాత భక్తులకు దర్శనం ఇవ్వడమనేది అత్తివరదరాజ స్వామి ప్రత్యేకత. స్వామి వారి విగ్రహాన్ని పుష్కరిణి నుంచి బయటకు తీసుకొచ్చి పవళింపు సేవతో ఈ వేడుకలను ప్రారంభించారు. స్వామిని వీక్షించేందుకు దేశదేశాల నుంచి వస్తున్న లక్షలాది భక్తులతో కాంచీపురం భక్తజన క్షేత్రంగా మారింది. నిత్యం దైవస్మరణలో ఉండే ఈ మహా క్షేత్రంలో అనంత పద్మనాభుని దర్శనం ఎంతో పుణ్యమని భక్తుల విశ్వాసం.సినిమా తారలు మొదలుకొని గవర్నర్లు, మంత్రులు, సామాన్య భక్త జనం కాంచీపురానికి పోటెత్తారు. కాంచీపురం చరిత్రలో ఇంతటి పెద్ద జనసందోహం చూసి ఉండరు. ప్రభుత్వ వర్గాలు సైతం ఈ స్థాయిలో భక్తులు వస్తారని ఊహించలేదు. 48 రోజుల వ్యవధి ఉన్న ఉత్సవం కారణంగా సులభంగానే నిర్వహించవచ్చని ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అంచనా వేశాయి. రోజురోజుకీ పెరిగిపోతున్న భక్తుల తాకిడిని చూసి ప్రభుత్వ వర్గాలే ఆశ్చర్యపోతుయాయి. అత్తివరదరాజస్వామిని ఇప్పటి వరకు కోటి మందికి పైగా దర్శించుకున్నారని ప్రభుత్వ అంచనా. 40 సంవత్సరాల తర్వాత కోనేటి నుంచి బయటకు వచ్చిన అత్తివరదరాజస్వామి 31 రోజులు శయన రూపంలోను 17 రోజులు స్థాన మూర్తిగా నిల్చొని దర్శనమిచ్చారు.

**బ్రిటిష్ వారు కూడా ఈయన భక్తులే..** దేశంలోని శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాల్లో కాంచీపురం ఒకటి. అక్కడి వైష్ణవాలయాల్లో ప్రసిద్ధి చెందింది వరదరాజ పెరుమాళ్ ఆలయం. వేఘవతి నది ఒడ్డున కొలువుదీరిన ఈ క్షేత్రానికి సంబంధించి ఎన్నో స్థల పురాణాలు ప్రచారంలో ఉన్నాయి. సాక్షాత్ బ్రహ్మదేవుడే ఈ శ్రీ అత్తి వరదరాజస్వామి విగ్రహాన్ని చెక్కించాడని, అందుకు దేవశిల్పి విశ్వకర్మ సహకరించాడని పురాణాలు చెబుతున్నాయి. అత్తి వరదరాజస్వామిని మహావిష్ణువు అవతారంగా భక్తుల విశ్వసిస్తుంటారు. స్థానికులు వరదరాజ పెరుమాళ్‌గా కొలుస్తుంటారు. ఈ స్వామి వారు...40 ఏళ్లకోసారి మాత్రమే దర్శనమివ్వటం వెనక ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి.దేశంలో మోక్షాన్ని ఇచ్చే నగరాలు ఏడు ఉన్నట్లు పురాణాలు పేర్కొంటాయి. ఆరు మోక్షపురులు ఉత్తర భారత దేశంలోనే ఉన్నాయి. అందులో ఒకే ఒక్క మోక్షపురి దక్షిణ భారతదేశంలో ఉంది. అదే కాంచీపురం. అలాంటి కాంచీపురంలోని ముఖ్యమైన ఆలయాల్లో వరదరాజ్ పెరుమాళ్ల ఆలయం ఒకటి. మూలవిరాట్టు అయిన విష్ణుమూర్తిని వరదరాజ స్వామిగా పిలుస్తారు. స్వామివారి దేవేరి పెరుందేవి. బ్రిటిష్ పాలకులు సైతం వరదరాజస్వామిపై భక్తి ప్రవత్తులు చాటుకున్నారు. బ్రిటిష్ గవర్నర్ జనరల్ రాబర్ట్ క్లైవ్ ఒకసారి అనారోగ్యం బారిన పడగా.. స్వామి వారిని వేడుకున్నాక సాంత్వన పొందారట. ఫలితంగా ఆయన, ఆయన భార్య వరదరాజ స్వామి భక్తులుగా మారి, స్వామివారికి కానుకలు, ఆభరణాలు సమర్పించారట. రాబర్ట్ క్లైవ్ 'మణికంఠిక' పేరుతో ఓ ఆభరణాన్ని ఇప్పటికీ స్వామి వారికి అలంకరిస్తుంటారు. అసలు ఈ అత్తివరదరాజ స్వామి ఎవరు? ఆయన 40 ఏళ్లకు ఒకసారి దర్శనం ఇవ్వడానికి గల కారణాలు ఏంటి? అని ఆరాతీస్తే పలు ఆసక్తి కరమైన విభిన్న కథనాలు స్థానికులు చెప్తారు. వాటిల్లో పురాణ కథనాలతో పాటు, చారిత్రక ఘట్టాలు ఉన్నాయి.

**తొలుత 60ఏళ్లకోసారే అవకాశం..** పురాణ కథనాల ప్రకారం కృతయుగంలో బ్రహ్మదేవుడు కంచిలో అశ్వమేధ యాగం చేశారట. యాగం నిర్విఘ్నంగా జరిగేలా విష్ణుమూర్తి కాపాడట.



ఆయనే ప్రస్తుతం ఉన్న మూలవిరాట్టు అత్తివరదరాజ స్వామి పెరుమాళ్. విగ్రహం మొత్తం అత్తి కలపతో తయారు చేయడం వల్ల ఈ స్వామి వారికి అత్తివరదుడు అనే పేరు వచ్చింది. బ్రహ్మదేవుని యజ్ఞకుండం నుంచి కూడా మరో విష్ణుమూర్తి ఉద్భవించారట. ఆ విష్ణుమూర్తి దారు విగ్రహమై యజ్ఞం తాలూకూ ఉష్ణ తాపంతో ఉన్నారట. అందుకే అత్తి వరదరాజ స్వామి విగ్రహానికి ఎల్లప్పుడూ పన్నీటి అభిషేకం చేసేవారట. తనలోని ఉష్ణతాపం చల్లార్చేందుకు ఆలయ కోనేరులో ఉంచాల్సిందిగా స్వామివారు అర్చకులకు కలలో వచ్చి చెప్పారని, అందుకే వరదరాజ స్వామిని కోనేటిలో ఉంచుతారని ఒక కథ ప్రచారంలో ఉంది. మొదటి స్వామి వారిని 60 ఏళ్లకొకసారి దర్శనార్థం ఉంచేవారు. కొన్ని శతాబ్దాల పూర్వమే.. 40 సంవత్సరాలకు కుదించారని చెబుతారు. వరదరాజ స్వామి విగ్రహాన్ని అత్తిచెట్టు కాండం నుంచి తయారు చేయటం వల్ల ఆపేరు స్థిరపడిపోయిందనీ అంటుంటారు. అందుకే ఆ విగ్రహం ఎన్నో ఏళ్లు నీటిలో ఉన్నా చెక్కు చెదరదు.

**పెరుమాళ్‌ను మోస్తున్న గజగిరి..** ఈ ఆలయానికి సంబంధించి మరో స్థల పురాణం కూడా ప్రచారంలో ఉంది. బ్రహ్మదేవుడు ఒక యజ్ఞం ప్రారంభించి, ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు స్వామి వారి విగ్రహాన్ని తయారు చేయించి కంచిలో స్వయంగా ప్రతిష్ఠించారని అంటారు. ఈ స్వామి అగ్ని దేవుని స్వరూపం. బయట ఎక్కువ కాలం ఉండలేరు. స్వామికి నిత్యాభిషేకాలు తప్పనిసరి. 9 అడుగులు ఉండే విగ్రహాన్ని మధ్య యుగంలో దాడులు జరుగుతున్న వేళ వెండి పెట్టెలో అమర్చి దేవాలయానికి దగ్గర్లో ఉండే పుష్కరణిలో దాచిపెట్టాలని నిర్ణయించారు. ఆపై అదే దేవుని శిల్పాన్ని ఆలయంలో ప్రతిష్ఠించారు. ఈ ఆలయంలో మూలవిరాట్టు వరదరాజ పెరుమాళ్ పశ్చిమం వైపు, తాయారు పెరుందేవి



తూర్పువైపు నిలబడినట్లు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఆలయం ఉన్న కొండ ఏనుగు రూపంలో ఉంటుంది. పెరుమాళ్ మోస్తున్నందున ఈ కొండకు అత్తిగిరి కొండ అనే పేరు కూడా ఉంది. ఈ ఆలయంలో బంగారు, వెండి బల్లులు భక్తులకు దర్శనం ఇస్తున్నాయి. వీటన్నిటికీ మించిన మరో విశిష్టత ఇక్కడ ఉంది. ఆలయ ప్రాంగణంలోని అనంతసరస్సుగా పిలుచుకునే పుష్కరిణిలో మూడు మంటపాలు ఉన్నాయి. ఆరు స్తంభాలు, నాలుగు స్తంభాల మంటపాలతో పాటు శ్రీ కృష్ణుడి దివ్య విగ్రహం ప్రతిష్ఠించిన మంటపాలు ఉన్నాయి. అత్తివరదర్‌గా పిలుస్తున్నవరదరాజ స్వామి విగ్రహాన్ని వెండి పెట్టెలో పెట్టి నాలుగు స్తంభాల మంటపంలో నీటి అడుగు భాగాన భద్రపరిచారు. 40 ఏళ్లకొకసారి పుష్కరణిలోని నీటిని తోడేసి విగ్రహం ఉన్న పెట్టె బయటకు తీసి విగ్రహాన్ని శుభ్రం చేస్తారు. పూజల తర్వాత ఆ విగ్రహాన్ని వసంత మంటపంలో ఉంచుతారు. 48 రోజుల తర్వాత స్వామి వారి విగ్రహం తిరిగి వెండి పెట్టెలో పెట్టి పుష్కరిణిలోని నాలుగు కాళ్ల మంటపంలో ఉంచి నీటితో నింపేస్తారు.

**మత్స్యావతారం ఎత్తి..సోమకుడిని వధించి** స్వామివారి జలావాసంపై రకరకాల కథనాలు ఉన్నాయి. పూర్వం యుద్ధం జరిగే సమయంలో ఆలయాలకు, దేవతా విగ్రహాలకు తగిన రక్షణ ఉండేది కాదు. ఆలయంలోని మూల విరాట్టును రక్షించుకునేందుకు అర్చకులు ఇలా భూమిలో దాచారని.. ఆపద సమయం ముగిసిన తర్వాత ఆ విగ్రహం బయటకు తీసి పూజించేవారని చెబుతారు. అత్తివరదరాజ స్వామిని భూమిలోపల దాచే సమయంలో ఏర్పడ్డ గుంత పుష్కరిణిగా రూపాంతరం



చెందిందని చరిత్ర చెబుతుంది. పురాణాలు మాత్రం యాగగుండం నుంచి అత్తివరదర్ పుట్టినట్లు చెబుతున్నాయి. మత్స్యావతారం ఎత్తి నీటిలో దాగివున్న సోమకుడిని వధించి వేదాలు కాపాడిన విష్ణువు కాంచీపురంలో అత్తివరదరాజ స్వామిగా నీటి కొలనులో విశ్రమిస్తాడని మరో పురాణ ప్రతీతి.

**విష్ణుకంచిలో కొలువైన అత్తివరదరాజ స్వామి** వైష్ణవులకు పరమ పవిత్రమైన 108 దివ్య క్షేత్రాల్లో అత్తివరదరాజ స్వామి ఆలయం ఒకటి . శ్రీరంగం, తిరుమల తరువాత కంచి శ్రీ వరద రాజ పెరుమాళ్ కోవెల అత్యంత పవిత్ర దర్శనీయ క్షేత్రం.ఈ 108 దివ్య తిరుపతుల్లో పదునాలుగు కంచిలోనే ఉండటం విశేషం. అందులో కొన్ని విష్ణు కంచిలో ఉండగా మరి కొన్ని శివకంచిలో ఉంటాయి. విష్ణు కంచిలోని ఈ వరద రాజ పెరుమాళ్ కోవెల...ఎంతో విశేష పౌరాణిక, చారిత్రక నేపథ్యం సంతరించుకుంది.

**రామానుజాచార్యుల నివాసమిదే!** వరదరాజ పెరుమాళ్ ఆలయాన్ని హస్తగిరి ఆలయం లేదా అత్తియురాన్ అంటారు. ఈ ఆలయం ఉన్న ప్రదేశాన్ని విష్ణు కంచి అని పిలుస్తారు. ఇక్కడే రామానుజాచార్యులు నివసించారని చెబుతారు. కృతయుగంలో బ్రహ్మ, త్రేతాయుగంలోగజేంద్రుడు, ద్వాపరయుగంలో బృహస్పతి, కలియుగంలో ఆదిశేషుడు, ఆల్వారులు, శ్రీరామానుజాచార్యులు, ఆదిశంకరులు ... ఈ స్వామిని సేవించారని పురాణాలు పేర్కొంటున్నాయి. మొత్తం 25 ఎకరాల్లో ఉండే ఈ ఆలయాన్ని మొదట కంచిని పాలించిన పల్లవ రాజు రెండో నంది వర్మ క్రీ.శ 8వ శతాబ్దంలో నిర్మించినట్లుగా తెలుస్తొంది. తర్వాత చోళరాజులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారని శాసనాలు తెలియజేస్తున్నాయి. మరెన్నో రాజవంశాలు ఆలయానికి తమ వంతు కర్తవ్యంగా సేవలందించాయి. విజయనగర రాజుల కాలంలోనే ఈ కోవెలలో ఎక్కువ నిర్మాణాలు జరిగి ప్రస్తుత రూపం సంతరించుకుంది. ఎన్నో తెలుగు, తమిళ, కన్నడ శాసనాలు ఇక్కడ కనిపిస్తాయి. మొత్తం మూడు ప్రాకారాలతో 32 ఉపాలయాలతో, 19 విమాన గోపురాలు 300 పై చిలుకు మంటపాలతో శోభాయమానంగా ఉంటుంది. అద్భుతమైన శిల్ప కళ ఈ ఆలయం సొంతం. ముఖ్యంగా అనంత పుష్కరిణి పక్కన ఉండే నూరు స్తంభాల మంటప శిల్ప శోభ వర్ణనాతీతం. ఒకే రాతిపై చెక్కిన గొలుసులు, కూర్మ సింహాసనానికి దిగువన అమర్చిన తిరిగే చక్రాలు, స్తంభాలకు చెక్కిన రామాయణ, మహాభారత సన్నివేశాలు మహాద్భుతంగా ఉంటాయి.

**ప్రమాదం నుంచి తప్పించుకోవడానికి నీటిలో...** చారిత్రక ఇతివృత్తాన్ని పరిశీలిస్తే 16శతాబ్దంలో ఈ వరద రాజస్వామి ప్రతిమకు గర్భగుడిలోనే పూజలు చేసేవారు. ముస్లిం పాలకులు వరుసపెట్టి కొన్ని ఆలయాల్లోని విగ్రహాలను ధ్వంసం చేయసాగారు. వారి బారి నుంచి కాపాటానికి స్వామివారి అర్చకులు ఆలయ కోనేరు అనంత సరస్పుష్కరిణిలో ఎవరికీ తెలియకుండా భద్రంగా దాచారట. ఆలయ నిర్వాహకులైన ధర్మకర్తలకు సైతం విగ్రహాన్ని ఎక్కడ దాచారో చెప్పలేదట. కొన్నేళ్ల తర్వాత పుష్కరిణిలో విగ్రహం దాచిన అర్చకులు మరణించారు. ముప్పు తొలగిన తర్వాత అప్పటి ఆలయ అర్చకులకు విగ్రహం దొరకలేదు. అందుకని గర్భగుడిలో మరో విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. ఆయనే ప్రస్తుత మూలవిరాట్ వరదరాజ స్వామి. స్వామి వారి దేవేరి పేరు పెరుందేవి. అంటే మహాలక్ష్మి అని అర్థం. ఆలయ కోనేరు పేరు అనంత సరస్. ఇది జీవ పుష్కరిణి. ఎప్పుడూ నీటితో కళకళాడుతూ ఉంటుంది. ఆలయ పుష్కరిణిలో నాలుగు కాళ్ల మండపం ఉంటుంది. మండపం కింద భాగంలో బిలం వంటి ప్రదేశంలో అత్తి వరదరాజ స్వామి 40 ఏళ్ల పాటు జలవాసం చేస్తారు. ఒకానొక సందర్భంగా నీరు పూర్తిగా ఇంకిపోయిందట. అప్పుడే కోనేటి గర్భంలో ఉన్న విగ్రహం బయటపడిందట. ఒకే ఆలయంలో ఇద్దరు మూలవిరాట్‌లు ఉండటం ఆగమశాస్త్రం ప్రకారం నిషిద్ధమట. అందుకే 40 ఏళ్లకోసారి కోనేటి నుంచి తీసి 48రోజుల పాటు భక్తుల సందర్శనార్థం బయటకు తీసే సంప్రదాయం మొదలైంది. అత్తి వరదరాజ స్వామిని 1783లో కోనేటి నుంచి వెలికి తీసినట్లు ఆలయంలో ఉన్న తెలుగు శాసనం చెబుతోంది. 40 ఏళ్లకోసారి దర్శనం ఏర్పాటు చేసే సంప్రదాయం 1854 నుంచి కొనసాగుతున్నట్లు అప్పటి వార్తా పత్రికల కథనాల ఆధారంగా తెలుస్తోంది. 1892, 1937, 1979 తర్వాత ఈ ఏడాదిలో మళ్లీ ఈ మహా క్రతువును నిర్వహించారు. 1977-78లో రాజగోపురం నిర్మాణ పనుల వల్ల ఈ క్రతువు రెండేళ్లు ఆలస్యమైంది. ఈ గుడికి సంబంధించి 362 రాత ప్రతులు లభించాయి. ఇందులో కొన్ని కాకతీయులు, తెలుగు చోళులకు చెందినవి కూడా ఉన్నాయి.

**దర్శనంపై కోర్టులో కేసులు......** శయన మూర్తిగా ఉన్న స్వామి యోగమూర్తిగా జ్ఞానం ప్రసాదిస్తారని, నిలువు మూర్తిగా భక్తుల కోర్కెలు తీరుస్తారని భావిస్తారు. అందుకే శయన మూర్తిగా ఉన్న స్వామివారిని రోజుకు లక్షమందికిపైగా దర్శించుకుంటారు. నిలువు మూర్తిగా దర్శనానికి ఉంచిన సమయంలో వారి సంఖ్య దాదాపు రెట్టింపయ్యింది. అత్తి వరదరాజ స్వామి దర్శనానికి సంబంధించి మద్రాసు హైకోర్టులో పలు దావాలు కూడా వేశారు. విదేశీ పాలకుల నుంచి కాపాడేందుకు స్వామి వారిని పుష్కరిణిలో దాచారని, ఇప్పుడు అలాంటి ప్రమాదం ఏమీ లేనందున 365 రోజులు స్వామి వారిని దర్శనానికి ఉంచాలని పిటిషన్ వేశారు.

కేవలం 48 రోజులు సరిపోవని మరో 10 రోజులు పెంచాలని ఇంకో పిటిషన్ వేశారు. మతాచారాల విషయంలో జోక్యం తగదని, ప్రస్తుత సంప్రదాయాన్నే కొనసాగించాలని మద్రాసు హైకోర్టు అన్ని పిటిషన్లనూ తోసిపుచ్చింది. మళ్లీ స్వామివారిని దర్శించుకోవాలంటే 2059లోనే సాధ్యం.

# శ్రీశైల దేవస్థానంలో అభివృద్ధి పనుల పరిశీలన

శ్రీశైలం (ప్రశ్న న్యూస్) పరిపాలనాంశాలలో భాగంగా కార్యనిర్వహణాధికారి ఎస్. లవన్న ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఘంటామఠం, విభూతి మఠం మరియు గణేశసదనమును పరిశీలించారు.ప్రాచీన కట్టడాల పరిరక్షణలో భాగంగా దేవస్థానం పంచమఠాల పునర్నిర్మాణ పనులను చేపట్టి పూర్తి చేయబడింది.ఇప్పటికే ఘంటామఠానికి సంబంధించి గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం, విమానగోపుర నిర్మాణాలు పూర్తి చేయబడ్డాయి. అలాగే ఘంటామఠ ప్రాంగణములోని ఉపాలయాలు కూడా పూర్తి చేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ మఠాల ప్రాంగణాల చుట్టూ పచ్చదనాన్ని ( ల్యాండ్ స్కేపింగ్ గార్డెనింగ్) అభివృద్ధి చేయాలన్నారు. ఈ వర్షకాలం పూర్తయ్యేలోగా పనులన్ని పూర్తి చేయాలన్నారు.ముఖ్యంగా మఠాల ప్రాంగణాలలో బిల్వం, కదంబం లాంటి దేవతా వృక్షాలను నాటాలన్నారు. క్షేత్ర పరిధిలో ముఖ్యమైన కూడళలో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించారు. అదేవిధంగా ఘంటామఠంలోని కౌమారీదేవి మరియు పాండవ గుహ వద్ద ఉన్న కాలభైరవస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. అదేవిధంగా వీరభద్రమఠాన్ని కూడా పునరుద్ధరించాలన్నారు. అనంతరం విభూతిమఠమును పరిశీలించారు. విభూతిమఠం చుట్టూ కూడా గార్డెనింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా భక్తులందరు ఈ మఠాలన్నింటికి ఒకేసారి దర్శించుకునేందుకు వీలుగా అన్నిమఠాలను కలుపుతూ ఒకే సర్క్యూట్గా) ఏక రహదారిని నిర్మించే పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.గణేశ సదన్ పరిశీలన: గణేశ సదన్



నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.కార్యనిర్వహణాధికారి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గణేశసదనము నిర్మాణాన్ని పరిశీలించారు.టూరిస్ట్ బస్టాండ్ సమీపంలో భక్తుల వసతి కోసం 220 గదుల సముదాయముగా గణేశ సదనముగా నిర్మించబడింది.మొత్తం 220 గదులతో నాలుగు బ్లాకులుగా నిర్మిస్తున్న ఈ సముదాయంలో ఎ బ్లాక్ నందు 36 గదులు మరియు 8 షూట్లు, బి బ్లాకులో 64 గదులు, సి బ్లాకులో 48 గదులు, డి బ్లాకులో 64 గదులు నిర్మించబడ్డాయి.అలాగే గణేశసదనం వెనుక భాగాన అడవి జంతువులు రాకుండా కంచె ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అలాగే గణేశ సదన్ వద్ద భద్రతా సిబ్బందిని



ఏర్పాటు చేయాలని భద్రతా విభాగాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు వి. రామకృష్ణ, మురళీధరరెడ్డి, సి.ఎస్.ఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న రెవెన్యూ పర్యవేక్షకులు శివప్రసాద్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు (ఐ/సి) చంద్రశేఖరశాస్త్రి, టి. సుబ్బారెడ్డి, ఉద్యానవ అధికారి లోకేష్, ఉద్యానవన విభాగ విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి, సహాయ ఇంజనీర్లు భవన్, విష్ణు, రాజేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్పల్లి నల్లపోచమ్మ దేవాలయంలో అన్నదానం



కంటోన్మెంట్ (ప్రశ్నన్యూస్) శ్రావణం మొదలవడంతో పేరుమోసిన ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి, సికింద్రాబాద్ బోయిన్పల్లి మల్లికార్జున నగర్ లో శ్రీ దేవీ నల్ల పోచమ్మ ఆలయంలో ఉదయం నుంచి భారీగా తరలివచ్చిన భక్తజనం.నాగులపంచమి సందర్భంగా మహిళలుఆలయంలో వారి కుటుంబ సభ్యులు పై అర్చన చేసుకునేవారు.అలాగే మరికొందరు నాగదొష నివారణ కోసం దేవాలయఅర్చకుల చేత సంకల్పం, దోషనివారణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే ఏడు దశాబ్దాల క్రితం గ్రామంలోగ్రామ పెద్దలు శ్రీ దేవీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట చేశారు.అప్పటి నుంచి స్థానిక ప్రజలు అమ్మవారి ఆలయానికి విచ్చేసి మొక్కులు తీర్చుకుంటారు.ఈ నేపథ్యంలో బోయిన్పల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత పదిహేను ఏళ్ళు గా నాగుల పంచమి రోజున గుడికి విచ్చేసిభక్తులకు ఐన్నదానకారిక్రమం నిర్వహిస్తామని బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్ పేర్కొన్నారు.సుమారు ప్రతి ఏటా లెక్కకు మించిన భక్తులు వచ్చినా తీర్థప్రసాదాలు అంద జేస్తామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్,భరత్ నగర్ మార్కెట్ సభ్యులు వేణు గోపాల్ రెడ్డి, గణేష్ చారి, ఎన్.నర్సింహా,యాదవ్,జి.నారాయణ యాధవ్, రఘువీర్ సింగ్, ఎన్.గోపాల్ యాదవ్,టి.సంజీ వ గౌడ్, ఎన్.సత్యనారాయణరెడ్డి,బి.రాజుగౌడ్,జీ.చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# భారీ మెజారిటీతో వనమా ను గెలిపిద్దాం : బొమ్మిడి శ్రీకాంత్

### వనమా కు టికెట్ కేటాయింపుతో గులాబీ శ్రేణుల ఆనంద హేల

భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు అంటే ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎంత గౌరవమో వేరేగా చెప్పనక్కర్లేదు. అసెంబ్లీలో సీనియర్ ఎమ్మెల్యే వనమా అంటూ ఆయనకు ఉన్న అనుబంధం గురించి పొగిడిన సందర్భం గుర్తుంచుకోవాలని కార్యకర్తలు అంటున్నారు. తాజా వివాదాల నడుమ కూడ మరోసారి ఎమ్మెల్యే టికెట్టును ఆయనకే కేటాయించడం విశేషం. కొత్తగూడెంలో తిరుగులేని నేతగా అవతరించిన "వనమా సైన్యానికి" పూర్తి మద్దతు ప్రకటించారు. టికెట్ల జాబితాలో కొత్తగూడెం ఎమ్మెల్యే పేరును ఖరారు చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యే వనమా కె టికెట్ వరించడంతో క్యాంప్ ఆఫీస్ వద్ద కోలాహల వాతావరణం నెలకొంది. నియోజకవర్గంలో గులాబీ శ్రేణులు ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారు. నియోజక వర్గ సమీకరణాల నేపథ్యంలో గెలుపుకు ఎక్కువ అవకాశాలు ఉన్న నాయకుడిగా వనమా కు పేరుంది. ఎవరెన్ని కుట్రలు చేసినప్పటికీ అధినాయకుడు మాత్రం వనమా కె పూర్తి ఆశీస్సులు అందజేశారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి పలు పదవులు పొంది ప్రజా నాయకుడిగా వనమా ముందుకు సాగుతున్నారు. నియోజక వర్గంలో తనదైన శైలిలో చెరగని ముద్ర వేశారు ఇప్పట్లో ఎవరు కూడ వనమా రికార్డ్ బ్రేక్ చేసే అవకాశాలు లేనట్టు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వనమా కు టికెట్ వరించినందుకు పెద్దాయన నువ్ కేక అంటున్నారు అభిమానులు. మొదటి నుండి టికెట్ వనమా కె వరిస్తుందన్న తన మాటలు నిజం అవడంతో చుంచుపల్లి మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బొమ్మిడి శ్రీకాంత్ ఎమ్మెల్యే వనమా తనయుడు వనమా రాఘవ కు పూలభిషేకం చేసి అభినందనలు తెలియచేశారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తొలిజాబితా విడుదలలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా కు మళ్లీ టికెట్ దక్కడంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం మిన్నంటింది. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. బిఆర్ఎస్ పార్టీ చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొమ్మిడి శ్రీకాంత్ మాట్లాడుతు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఎమ్మెల్యే వనమా సీఎం ఆశీస్సులతో మళ్ళీ టికెట్ పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు ఎవరెన్ని కుట్రలు చేసిన పోటీ చేసేది గెలిచేది వనమా వెంకటేశ్వరరావు మాత్రమే అన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఆయనకె పట్టం కట్టి మళ్లీ విజయం అందిస్తారన్నారు. అభివృద్ధి పదంలో దూసుకువెళు తున్న ఎమ్మెల్యే వనమా కు టికెట్ రావడంతో ప్రతిపక్షాలకు చమటలు మొదలయ్యాయని కాంగ్రెస్ బిజెపిలకు డిపాజిట్లు కూడా దక్కనివ్వమన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలతో పాటు పాల్వంచ కొత్తగూడెం పట్టణాలు అభివృద్ధిలో ముందున్నాయని, ఇవిలా తీర్చిదిద్దుకున్నాయంటే ఎమ్మెల్యే సహకారమేంతో ఉందని, రైతులను, వివిధ కులవృత్తుల వారిని ఆదుకుంటున్న ప్రభుత్వం





కెసిఆర్ ప్రభుత్వమని భారీ మెజారిటీతో వనమా ను గెలిపించడం కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, ఎంపీపీ బాదవత్ శాంతి, లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు, కొండా స్వామి, టీబీజీకేఎస్ రజాక్, కాపు కృష్ణ, బాతావత్ శ్రీకాంత్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా నాయకులను అవమానించిన కేసీఆర్

**- 33 శాతం మహిళ రిజర్వేషన్ కోసం మోడీని డిమాండ్ చేసిన కవిత వాళ్ళ అయ్యాను ఎందుకు డిమాండ్ చేయలేదు?**

**-ఎమ్మెల్సీ కవిత తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలి.**

**- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) జనాభాలో 50 శాతం ఉన్న మహిళలకు బిఆర్ఎస్ పార్టీ 119 స్థానాల్లో 7గురు మహిళలకు టికెట్ ఇచ్చి తెలంగాణ మహిళలను అవమానించిందని చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ లిక్కర్ స్కాం నుండి దేశ ప్రజలను పక్క దారి పట్టించేందుకు కవిత మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అని ఢిల్లీలో డ్రామా ఆడి తెలంగాణలో వచ్చే సరికి 3 శాతం టిక్కెట్లు ఇస్తూ మహిళలను అవమాన పరచడాన్ని తీవ్రంగా కడిస్తున్నమని ఆమె మండిపడ్డారు.ఢిల్లీలో ధర్నా చేసి బీజేపీని 33 శాతం మహిళ రిజర్వేషన్ ఇవ్వాలి అని మోడీని డిమాండ్ చేసిన కవిత మరి తెలంగాణలో వాళ్ళ అన్నయ్యను ఎందుకు ఒప్పించలేకపోయారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కవిత, ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలన్నారు. పదేపదే కవిత చేసిన ధర్నాలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులంతా పట్టుమని పది మంది మహిళలకు మీ సొంత పార్టీలో టిక్కెట్లు ఇవ్వకుండా అవమానిస్తుంటే ఎందుకు నోరు మెదపటం లేదని, మంత్రులు ప్రజాప్రతినిధులను నవత రెడ్డి విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ మహిళలను చిన్న చూపు చూసినందుకు మహిళలందరు రాబోయే ఎన్నికల్లో ఓట్ల ద్వారా బుద్ధి చెప్పాలని అహంకార దొర ప్రభుత్వాన్ని గద్దె మంచి ఫామ్ హౌస్ కే పరిమితం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ భూములను కబ్జాదారులకు కట్టబెడుతున్న సీఎం

**తప్పుడు సర్వేనెంబర్లు చూపుతూ**
**కబ్జాదారుల ఇష్టారాజ్యం**
**కబ్జాదారులకు అధికారులు**
**సహకరించడం దురదృష్టకరం**
**ప్రగతి నగర్లో 5 ఎకరాల్లో**
**డంపింగ్, గ్రేవ్యార్డ్ కబ్జా**
**గాజులరామారంలోనూ ప్రభుత్వ**
**భూముల కబ్జాలపై విచారణ జరపాలి**
**ప్రభుత్వ భూములను కాపాడకుంటే పెద్ద**
**ఎత్తున ఆందోళనలు చేస్తాం**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) బిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు పూర్తిగా అంతరించిపోతున్నాయని, కబ్జాదారులకు సీఎం కేసీఆర్ ప్రభుత్వ భూములను దారాదత్తం చేస్తున్నారని మాజీ మంత్రి, బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ విమర్శించారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల ప్రగతినగర్లో ఈటెల రాజేందర్ పర్యటించారు. ప్రగతి నగర్లోని డంపింగ్ యార్డ్, గ్రేవ్ యార్డ్ లు కబ్జాకు గురవుతున్న నేపథ్యంలో ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రజా ఆస్తుల ధ్వంసం, శంషీగూడ సర్వేనెంబర్ 57 పేరుతో సుప్రీంకోర్టుకు తప్పుడు రిపోర్టు సమర్పించి, అధికారుల సహకారంతో అనుమతులు తెచ్చి మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రత్యక్ష, పరోక్ష అండదండల వల్ల ప్రభుత్వ భూమిని దర్జాగా సిసిఎల్ఏ, కలెక్టర్, కూకట్పల్లి రెవెన్యూ అధికారుల సహకారంతో రిజిస్ట్రేషన్ ఎన్ఓసి పొందడమే కాకుండా ఫినిక్స్(నిర్మలాదేవి) బినామీ సంస్థ అయిన ఎక్సెల్ల ప్రాపర్టీస్కు డెవలప్మెంట్కు ఇవ్వడం జరిగిందని, సర్వే నెంబర్ 57 శంషీగూడ చూపిస్తూ గాజుల రామారా%శీ%, ప్రగతి నగర్ లోని ప్రభుత్వ భూములను దర్జాగా 92 ఎకరాల ఆక్రమించుకొని, ప్రజాస్తులను ధ్వంసం చేయడం జరుగుతుందని ఎన్.ఎం.సీ బీజేపీ నాయకులు ఎమ్మెల్యే ఈటెల రాజేందర్కు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఈ సర్వేనెంబర్ పక్కనే ప్రవేట్ వ్యక్తులు ఫ్లాట్లు కొనుగోలు చేసి అనుమతులు తెచ్చుకున్న వారిని కబ్జాదారులు భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా వాటిని లాగేసుకున్న పరిస్థితికి కారణమైన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అవసరమైతే కోర్టు నందు రీపిటిషన్ వేయాలని డిమాండ్ చేస్తూ క్షేత్రస్థాయిలో పర్యటించి, నిరసన వ్యక్తం చేశారు. సీఎం కెసిఆర్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను రక్షించడం మాటేమో గానీ భక్షించడమే జరుగుతుందని, పూర్తిగా రియల్ ఎస్టేట్ బ్రోకర్లకి సహకరిస్తుందని, సర్వేనెంబర్ 57 శంషీగూడ మొత్తం భూమి 274 ఎకరాలు ప్రభుత్వ భూమిని కాస్రా పహాని రికార్డులు చెబుతున్నా కూడా కోర్టు నందు సరైన వాదనలు, కౌంటర్ ఫైల్ చేయకపోవడం, ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే ఈ రోజు ప్రభుత్వ భూమి 92 ఎ.. ప్రైవేటు భూమి అని చెప్పుకోవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం సహకరిస్తుందని, ఇప్పటి వరకు కూడా సుప్రీంకోర్టు గాని హైకోర్టు గాని దేశ్పాండే, నిర్మల దేవికి ప్రభుత్వ భూమిని కట్టబెడుతూ ఉత్తర్వులు గాని, ఫైనల్ డిగ్రీ గాని ఇచ్చిన దాఖలు లేవన్నారు. పైగా సుప్రీంకోర్టు ఆర్డర్ను సాగా చూపిస్తూ సర్వే నెంబర్ 57, శంషీగూడలోని ప్రభుత్వ భూమి లేకపోవడం వల్ల ప్రగతి నగర్ డంపింగ్ యార్డ్ స్థలాన్ని, గాజుల రామారా%శీ%లోని 92 ఎకరాల ప్రభుత్వ భూమిని కూకట్పల్లి ఎంఆర్ఓ రిజిస్ట్రేషన్ చేయడం చూస్తేనే ప్రభుత్వ భూమిని అప్పనంగా 5000 కోట్ల రూపాయల విలువగల భూమి ప్రైవేటు పరం కావడంలో సీఎం కెసిఆర్ ప్రభుత్వం పాత్ర ప్రజలకు చాలా స్పష్టంగా అర్థమవుతుందన్నారు. అదేవిధంగా 92 ఎకరాల ప్రభుత్వ భూమిని కూకట్పల్లి రెవెన్యూ అధికారుల(గోవర్ధన్) ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసుకుని దాదాపు 130 ఎకరాల వరకు కబ్జా పెట్టడం కాకుండా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేయడం, అనుమతులు లేకుండా అమ్మకాలు ఎక్సెల్ల ప్రాపర్టీస్ చేస్తున్నా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఎందుకు సహకరిస్తున్నారని ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామని తెలంగాణ వచ్చాక గొప్పలు చెప్పిన సీఎం కెసిఆర్, ఈరోజు దేశ్ పాండే, నిర్మలాదేవి వంటి రియల్ ఎస్టేట్ బ్రోకర్లతో లాలూచీపడి సుప్రీంకోర్టులో తప్పుడు తీర్పు రావడానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించడం కాకుండా మంత్రికి సంబంధం ఉన్న ఫినిక్స్ కంపెనీకి దొడ్డిదారిన ఎక్సెల్లే ప్రాపర్టీస్ కి డెవలప్మెంట్ కి ఇప్పించడంలో బిఆర్ఎస్ పార్టీ పెద్దల పాత్ర ఎంతో ఉందని, అంతేకాకుండా అడ్డదారులు నిబంధనలకు విరుద్ధంగా కోర్టులో కేసులు పెండింగ్ ఉందని, హైకోర్టు గాని ఫైనల్ డిగ్రీ లేకపోయినా ప్రభుత్వ భూమిని దొడ్డిదారుల్లో సర్వే చేసి దక్కించుకొని దర్జాగా అనుభవిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటేనే ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్స్ దందాకి దొడ్డిదారిన సీఎం కెసిఆర్ ప్రభుత్వం ఏ విధంగా సహకరిస్తుందో అర్థమవుతుందన్నారు.

తక్షణమే ప్రజాస్తులను స్వాధీనం చేసుకుని, వాటిలోని ప్రజా ఆస్తుల కూల్చివేసిన ఘటనపై పోలీస్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ భూమిని పరిరక్షించడానికి రిపిటేషన్ వేయాలని, ప్రభుత్వ భూమిని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ కు దొడ్డి దారిన రిజిస్ట్రేషన్ చేసిన కలెక్టర్, రెవెన్యూ, సిసిఎల్ఏ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటాలు ఉదృతం చేస్తామని, ప్రజలకి, ప్రజాస్తులకి, బాధితులకు అండగా ఉంటామని, ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోకుంటే త్వరలోనే సిబిఐ సంస్థకు ఫిర్యాదు చేస్తామని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మాధవి, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు హరీష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ జిల్లా, మండల స్థాయి నాయకులు, కుకట్పల్లి, శేర్లింగంపల్లి బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడుపాయల అభివృద్ధికి 100 కోట్లు ఇస్తానన్న కేసీఆర్ దానిని ప్రకటించిన తర్వాతనే మెదక్ లో అడుగు పెట్టాలి.

**బిలేకపోతే తప్పయిందని ఏడుపాయల వనదుర్గం మాత**
**ముందు కెసిఆర్ ముక్కు నేలకు రాసి,**
**కొబ్బరి కాయ కొట్టి తప్పు జరిగిందని ఒప్పుకోవాలి.**
**టీపిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )ప్రజలని కాదు దేవుళ్లను సైతం రాజకీయాల కోసం వాడుకొని ఎలక్షన్లలో లబ్ది పొందాలని చూస్తున్న కెసిఆర్.23వ తారీఖున నూతన కలెక్టర్ ఆఫీస్,ఎస్పీ ఆఫీస్ ప్రారంభోత్సవానికి వస్తున్న కేసీఆర్ కు పిసిసి అధికార ప్రతినిధి మ్యాడమ్ బాలకృష్ణ సవాల్ విసిరారు.గతంలో మెదక్ వచ్చినప్పుడు ఇచ్చిన హామీల గురించి ఏమైందని ప్రశ్నించారు. అలాగే ఏడుపాయల అభివృద్ధికి వంద కోట్లు కేటాయించడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే ఇక్కడ పాలాభిషేకాలు చేశారని, మంత్రులు, ఎమ్మెల్సీ, ఎంపీ, వివిధ సందర్భాల్లో గుర్తు చేశారని ఇప్పుడు ఆ 100 కోట్లు ఏమయ్యాయి అని అల్లుడు హరీష్ రావు జోబులకు పోయాయా లేదా పద్మాదేవేందర్ రెడ్డి పర్సులోకి పోయాయా అని ప్రశ్నించారు.గతంలో ఇచ్చిన హామీలనే నెరవేర్చని నువ్వు ఇప్పుడు ఇచ్చే హామీలను చూసి మెదక్ ప్రజలు ఎలా విశ్వసించాలని ప్రశ్నించారు.తెలంగాణలో రెండవ అతిపెద్ద జాతరైన ఏడుపాయలకు మీరు ప్రతి సంవత్సరం జాతరకు పట్టు వస్త్రాలు తప్ప మీరు ఖర్చు చేసింది శూన్యమని తెలియజేశారు.లేకపోతే ఆ పాపం నిన్ను జన్మజన్మంతాము వెంటాడుతుందని దుయ్యబట్టారు.

## ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి ఘన స్వాగతం బిఆర్ఎస్ నాయకులు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పద్మా దేవేందర్ రెడ్డి పేరును ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థుల ప్రకటన అనంతరం హైదరాబాదు నుంచి మెదక్ క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయి తినిపించారు. బారాసలో చేరినకాంగ్రెస్నాయకులుపాపన్నపేట మండల పరిధిలోని కొంపల్లికి చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సమక్షంలో బారాస లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చీకోడ్ పి ఏ సి ఎస్ డైరెక్టర్ విట్టల్ రెడ్డి, సాయిలు, గ్రామ వార్డు సభ్యులు యాదయ్య,చంద్రయ్య మైనుద్దీన్, మల్లేష్, రవీందర్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేశం, దత్తు, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కేబినెట్ విస్తరణ

## - తెలంగాణలో కేబినెట్ విస్తరణకు కేసీఆర్ స్కెచ్
## - ఆ ఇద్దరు కీలక నేతలకు ఛాన్స్ ఇవ్వనున్నట్టు ప్రచారం
## - ఆ జిల్లా మంత్రికి ఉద్వాసన పలుకుతారని వార్తలు



తెలంగాణలో ఎన్నికల ఘడియలు దగ్గరపుడుతున్న సమయంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కాగా 115 మంది బీఆర్ఎస్ అభ్యర్థులను గులాబీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. అయితే ఎన్నికలకు ఇంకా మూడు నెలల సమయం ఉండగా అన్ని పార్టీల కంటే ముందుగానే గులాబీ బాస్ అభ్యర్థులను ప్రకటించింది విపక్షాలకు సవాల్ విసిరారు. మరోవైపు దాదాపు సిట్టింగులకే మళ్లీ ఛాన్స్ ఇవ్వటంతో ఇన్ని రోజులుగా ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న ఆశావహులను బుజ్జగించేందుకు గానీ లేదా సంతృప్తులు పక్క పార్టీలకు వెళ్లిపోయినా జరిగే నష్టాన్ని పూడ్చుకోవటానికి గానీ తగినంత సమయం దొరికే అవకాశం ఉండనుంది. ఇదిలా ఉంటే ఇదే సమయంలో రేపో, ఎల్లుడో కేబినెట్‌లో మార్పులు చేర్పులు చేయనున్నట్టు వార్తలు వస్తున్నాయి. అందులో తాము పోటీ చేయాలని టికెట్ ఆశించి తన మాటతో వెనక్కి తగ్గిన కీలక వ్యక్తులకు అవకాశం కల్పించాలని నిర్ణయించుకున్నారు.

అయితే ఈటల రాజేందర్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసినప్పటి నుంచి ఆయన స్థానం ఖాళీగానే ఉంటోంది. కాగా ఈ సమయంలో ఆ ఖాళీని పూర్తి చేయాలని గులాబీ బాస్ కొత్త స్కెచ్ వేశారు. అయితే ఈటల స్థానంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికైనా లేదా ఎమ్మెల్యే గంపా గోవర్ధన్‌కైనా చోటు దక్కే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఎన్నికల సమయంలో తాండూరు నుంచి టికెట్ ఆశించగా మళ్లీ రోహిత్ రెడ్డికే ఛాన్స్ ఇచ్చారు. అయితే నిరాశతో ఉన్న మహేందర్ రెడ్డిని క్యాబినెట్‌లోకి తీసుకుని బుజ్జగించే ప్రయత్నం చేయనున్నట్టు తెలుస్తోంది. 2014లో తొలిసారి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన సమయంలో రవాణా శాఖ మంత్రిగా మహేందర్ రెడ్డి పనిచేశారు. ఆ తర్వాత 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోగా ఎమ్మెల్సీగా ఆయనకు అవకాశం కల్పించారు. ఇక కాంగ్రెస్ నుంచి ఎన్నికై ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరిన సబితారెడ్డికి క్యాబినెట్‌లో అవకాశం ఇవ్వటంతో మహేందర్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారు. ఒకానొక దశలో పార్టీ కూడా మారనున్నారనే వార్తలు వచ్చాయి. కాగా ఇప్పుడు టికెట్ కూడా ఇవ్వకపోవటంతో ఉన్న మూడు నెలలైన మంత్రి హోదా కల్పించాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది.

మరోవైపు.. కామారెడ్డి ఎమ్మెల్యే గంపా గోవర్ధన్ తన స్థానాన్ని తృణప్రాయంగా సీఎం కేసీఆర్ కోసం త్యాగం చేస్తుండగా.. ఆయనకు కూడా ఈ మూడు నెలల్లో సరైన గౌరవం ఇచ్చి సంతోషపెట్టాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఒకేసారి ఇద్దరిని తీసుకోవాలంటే ఇప్పటికే ఉన్న ఒకరిని తప్పించక తప్పని పరిస్థితి.. ప్రస్తుతం కేసీఆర్ కేబినెట్‌లో ముగ్గురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు మంత్రులుగా ఉన్నారు. కాగా మళ్లీ పట్నం మహేందర్ రెడ్డిని తీసుకుంటే ఆ సంఖ్య నాలుగుకు చేరనుంది. దీంతో ఓ రెడ్డి మంత్రికి ఉద్వాసన పలకనున్నారు. ఎన్నికలకు మరో మూడు నెలలే ఉంది కాబట్టి ముగ్గురిలో ఒకరిని బుజ్జగించి ఆ పదవిని పట్నం మహేందర్ రెడ్డికి ఇవ్వాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. అందులోనూ మహేందర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఇద్దరిదీ రంగారెడ్డి జిల్లానే కావటంతో ఇక ఆమెనే తప్పించనున్నారా అన్నది కూడా ఇప్పుడు చర్చగా మారింది. అయితే ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు గవర్నర్ తమిళిసై కూడా పాండిచ్చేరిలో ఉన్నారు.

# టిక్కెట్ రాలేదని కాంగ్రెస్‌లోకి రేఖా నాయక్.?

## - ఖానాపూర్ టిక్కెట్ ఇవ్వని బీఆర్ఎస్ అధిష్ఠానం
## - రేఖా నాయక్ కాంగ్రెస్‌లోకి వెళ్తారని జోరుగా ప్రచారం
## - ఇప్పటికే రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రేఖా నాయక్ భర్త



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తనకు టిక్కెట్ దక్కకపోవడంతో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ బీఆర్ఎస్ పార్టీని వీడే అవకాశాలు ఉన్నట్లుగా జోరుగా ప్రచారం సాగుతోంది. ఆమె మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారని తెలుస్తోంది. ఈ రోజు బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ 115 నియోజకవర్గాలకు ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించారు. ఏడు చోట్ల మినహా మిగతా అన్నిచోట్లా సిట్టింగ్‌లకు అవకాశమిచ్చారు. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్‌కు కూడా ఈసారి టిక్కెట్ దక్కలేదు. దీంతో ఆమె పార్టీని వీడనున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ఆమె భర్త అజ్మీరా శ్యామ్ నాయక్ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ క్రమంలో రేపు రేఖా నాయక్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లుగా తెలుస్తోంది. ఈ రోజు లేదా రేపు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మాణిక్ రావు ఠాక్రేను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసే అవకాశముందని తెలుస్తోంది. టిక్కెట్ పైన హామీ తీసుకొని పార్టీలో చేరుతారని తెలుస్తోంది.

# టికెట్ విషయం కెసిఆర్ తోని తేల్చుకుంటా - బండి రమేష్

### - శేరిలింగంపల్లి టికెట్ విషయంలో కెసిఆర్ పునరాలోచించుకోవాలి బండి రమేష్ విజ్ఞప్తి
### - శేరిలింగంపల్లి నియోజకవర్గం పుట్టినప్పుడే ఎమ్మెల్యేగా పోటీ చేశా బండి రమేష్ ఇప్పుడు కొత్తగా అడగడం లేదు

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్లు డిక్లేర్ చేసిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి తనకు టికెట్ రాకపోవడంతో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ మియాపూర్ లోని తన క్యాంప్ ఆఫీసులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ఇప్పటివరకు పార్టీ కోసం మీరిచ్చిన అన్ని బాధ్యతలను తూచా తప్పకుండా పనిచేశానని అలాంటప్పుడు తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడం బాధాకరంగా ఉందని బండి రమేష్ తన ఆవేదనని వ్యక్తం చేశారు. నాకంటే పార్టీలోకి వెనక వచ్చిన వాళ్లకు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు టికెట్లు ఇచ్చారు అని, తనకు ఇప్పటివరకు ఏ పదవి ఇవ్వకపోవడం చాలా బాధగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 18 సంవత్సరాల క్రితం రాజకీయంలో అడుగుపెట్టిన రాజకీయ నాయకునిగా గుర్తింపు నిచ్చింది ప్రజారాజ్యం పార్టీ చిరంజీవి అల్లు అరవింద్ పవన్ కళ్యాణ్ కి రుణపడి ఉంటా అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఆర్గనైజేషన్ సెక్రటరీగా పని చేశారు.

చంద్రబాబు ఆదేశాల మేరకు 2014 లో అరికెపూడి గాంధీ విజయం కోసం తాను ఎంతో కృషి చేశానని చెప్పారు. 2016 జిహెచ్ఎంసి ఎలక్షన్లో కేసీఆర్ ఆహ్వానించారు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరాను. కార్పొరేటర్ గెలిపించేందుకు కృషి చేశా పది టికెట్లు గెలిపించాం. ఖమ్మం కార్పొరేషన్ ఎలక్షన్ లో కూడా ఎంతో కృషి చేశాను. ప్రతి ఎన్నికల్లో తన వంతు కృషి చేశానని తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా 2018 ఎన్నికల్లో సికింద్రాబాద్ లో ఆరు అసెంబ్లీ సీట్లు గెలిపించేందుకు తన వంతు కృషి చేశాను హుజురాబాద్ లో ఐదు క్లస్టర్స్ అబ్జర్వర్గా ఉన్నాను. ప్రజల సేవ చేయడానికి రాజకీయాలకు వచ్చాను కానీ నాకు అవకాశం రాలేదు పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పనిచేసనని తెలిపారు. కేటీఆర్ అంటే అభిమానం తెలంగాణకు పోర్టికల్ హీరో రోల్డ్ మాడల్ సిరిసిల్ల 10,5000 మందిని పార్టీ సభ్యత్వం చేయించాం. శేరిలింగంపల్లి నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని అడిగాను కేటీఆర్ మాట ఇచ్చారు. అందుకోసమే పార్టీ



ఆఫీసును ఓపెన్ చేశానని బండి రమేష్ తెలిపారు. చాలా బాధగా ఉంది బండి రమేష్ 18 సంవత్సరాలుగా పార్టీలకు సేవ చేస్తూ వచ్చాను ప్రజలకు సేవ చేసే అవకాశం ఈసారి వస్తుందని ఆశిస్తున్నాను ఆ అవకాశాన్ని కేసీఆర్ కల్పిస్తారని అనుకున్నాను కానీ ఈరోజు నా పేరు అనౌన్స్మెంట్ చేయకపోవడంతో చాలా బాధగా ఉందని అన్నారు. ఏమాత్రం అవకాశం ఉన్న టికెట్టు తనకు ఇవ్వాలని కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రజల తోటి ఉంటా ప్రజల కష్ట సుఖాలతో పాలు పంచుకుంటా బండి రమేష్ తెలియజేశారు.

# ఘనంగా కక్కిరేణి హరీష్ జన్మదిన వేడుకలు



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు కక్కిరేణి హరీష్ జన్మదిన వేడుకలు వారి నివాసం గోకలేనగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన విచ్చేసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, సుమన్ రావు, రంగ రవి, చింత కింది ప్రవీణ్, పూల కృష్ణ, రమేష్ నాయక్, శ్రవణ్ ప్రకాష్, దారం వెంకటేష్ గుప్త, రాజు, శశి, గణేష్ ,భరత్, నరసింహ, రాజు, ముసిగంపల శివ గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డి

### అందరినీ కలుపుకుపోతా
### టికెట్ కేటాయించిన బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మంత్రి హరీష్ రావుల కు కృతజ్ఞతలు



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉద్యమకారులు సీనియర్ నాయకులు, కార్యకర్తలనుకలుపుకొని పోతామని,గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తా అని ఉప్పల్ నియోజకవర్గం భారాస అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నమ్మకం తో నాకు ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి కేసిఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,హరీష్ రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు సైనిక్ పూరి లోని పార్టీ కార్యాలయం లో బండారి లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడారు.కేసిఆర్ ఆదేశాల మేరకు 2018 లో పార్టీ లో చేరి అభ్యర్థి గెలుపుకు కృషి చేశానని అప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీ నాకు ఏ బాధ్యత అప్ప జెప్పిన పార్టీ కోసం పని చేశాను అని అన్నారు.ప్రజల ఆశీర్వాదంతో ఉప్పల్ నియోజకవర్గంలో లక్ష మెజారిటీ సాధిస్తానని ఉప్పల్ నియోజకవర్గం లో గులాబీ జెండాను ఎగరవేస్తా అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ అధ్యక్షులు, బి ఎల్ ఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పై బిఆర్ఎస్ లీడర్లు అసమ్మతి సెగ..!!

### మెదక్ టికెట్ మార్చకపోతే ఆందోళన తప్పదు..
### ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పై ఘాటు వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ లీడర్లు ...!!!

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 115 ఎమ్మెల్యే అభ్యర్థులను ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రకటించగా మెదక్ నియోజకవర్గం నుంచి పద్మ దేవేందర్ రెడ్డిని బరిలోకి దించగా కొందరికి బిఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పై అసంతృప్తి ఉన్నందువలన బిఆర్ఎస్ నాయకులు అందరూ కలిసి మెదక్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి బిఆర్ఎస్ సీనియర్ లీడర్లు తెలంగాణ ఉద్యమ నేతలు జీవన్ రావు , పాపన్నపేట ఎంపీపీ ప్రశాంత్ రెడ్డి ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మెదక్ ఎమ్మెల్యే టికెట్టు పద్మ దేవేందర్ రెడ్డి కి ఇవ్వడంతో స్థానిక బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు తెలంగాణ వచ్చిన నుండి మెదక్ పట్టణం ఏమీ అభివృద్ధి చేసిందని వారు ఎమ్మెల్యే పై ఘాటు వ్యాఖ్యలు చేశారు తక్షణమే ఎమ్మెల్యే టికెట్ మార్చకపోతే ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పై వ్యతిరేక ప్రచారం చేసి డిపాజిట్ గల్లంత చేస్తామని వారు తెలిపారు

### తెలంగాణ ఉద్యమ నాయకులకు సముచిత స్థానం లేదు



తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నాయకులకు సరైన గౌరవం లేదు కేవలం తెలంగాణ ద్రోహులకు మాత్రమే పదవుల కేటాయిస్తుంటే తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసి జైలు పాలు లాటి దెబ్బలు తిని ఎన్ని ఉడదుడుకలు వచ్చిన కానీ తెలంగాణ ఉద్యమం ఆపలేదు తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ నాయకులకు సరైన గౌరవం లేదు కేవలం తెలంగాణ ద్రోహులు మాత్రమే సమోచిత స్థానం ఉన్నది

### దేవేందర్ రెడ్డి గొప్ప మేధావి ఎంపీపీ ప్రశాంత్ రెడ్డి

ఎమ్మెల్యే పద్మ భర్త దేవేందర్ రెడ్డి చాలా గొప్ప మేధావి అని పాపన్నపేట ఎంపీపీ ప్రశాంత రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు మెదక్ మున్సిపాల్ చైర్మన్ పదవిని అమ్ముకొని తెలంగాణ ఉద్యమ



సమయంలో ముందుండి పోరాడిన మల్లికార్జున గౌడ్ కి సముచిత స్థానం లేదు అని పాపన్నపేట ఎంపీపీ ప్రశాంత్ రెడ్డి విమర్శించారు సిద్ధిపేటకు ప్రభుత్వం కార్యాలయం తరలిపోతుంటే ఎమ్మెల్యే కండ్లు మూసుకున్నదా. దేవేందర్ రెడ్డి 1000 ఎకరాల భూమి ఎక్కడ నుంచి కొన్నాడు అని దేవేందర్ రెడ్డి సమాధానం చెప్పాలి డబుల్ బెడ్ రూమ్ స్కాం సంక్షేమ పథకాలలో కమిషన్లు మరెన్నో స్కామ్ లకు మారుపేరు దేవేందర్ రెడ్డి అని పాపన్నపేట ఎంపీపీ ప్రశాంత్ రెడ్డి విమర్శించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరికల పర్వం

### గులాబి దళంలోకి బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్
### గులాబి కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా



పరకాల (ప్రశ్న న్యూస్) నియోజకవర్గం బిజెపి సీనియర్ నేత, కో కన్వీనర్, జిన్న రామకృష్ణారెడ్డి గులాబీ కండువా కప్పుకున్నారు. వారికి శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలు అంతరించి పోతున్నాయనీ అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ కంటికి రెప్పల కపాడుకుంటుందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ఏనాడు ప్రజా సంక్షేమం ఎరుగని కాంగ్రెస్, బిజెపి పార్టీకి నాయకులు కరువయ్యారని, అభివృద్ధి నిరోధక పార్టీ బీజేపీకి కార్యకర్తలే లేరని ఎమ్మెల్యే విమర్శించారు. గ్రామాల్లో పర్యటించి తప్పుడు ప్రచారాలు చేస్తున్న మతతత్వ పార్టీ నాయకులను నిలదీయాలని కోరారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఏ ఏ సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయో ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బాశాబోయిన పైడి ,వార్డ్ మెంబర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రవీణ్ రెడ్డి,నీటి సంఘం బాశబోయిన సదానందం మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మాపై ఎందుకు ఈ వివక్షా యన్.ఎచ్.ఎం ల్యాబ్ టెక్నిషియన్లు




సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్) ప్రాణాంతక వ్యాధుల నిర్ధారణలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి రోగులకు సేవచేస్తున్న తమ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి ఆక్షేపనీయమని ఎన్ఎచ్ఎం ఆధీనంలో పనిచేసే ఎన్టీఈపి విభాగం తెలంగాణ ఎన్ఎచ్ఎం ల్యాబ్ టెక్నిషియన్ల అసోసియేషన్ (రిజిస్టర్ నెం.143/2022) అధ్యక్షులు కే. లక్ష్మారెడ్డి అసహనం వ్యక్తం చేసారు.తమ హక్కుల సాధనలో భాగంగా కొఠిలోని డైరెక్టర్ అఫ్ హెల్త్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతు ప్రభుత్వ నిభందనలకు లోబడి డిఎస్సీ ద్వార నియామాకాలను పొందిన 620 మంది ల్యాబ్ టెక్నిషియన్లు దాదాపు 22 సంవత్సరాలుగా చాలీచాలని జీతభత్యాలతో కుటుంబ భారాలను మోస్తు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొని రోగులకు సేవలందిస్తాన్నాను తమపట్ల ప్రభుత్వానికి కనీస సానుభూతి కూడా కరువైదని ఆవేధన వ్యక్తం చేసారు. ఇటీవల ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తు చేపట్టిన కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణలో తమను విస్మరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వోధ్యోగులకు సమానంగా ఎలాంటి ఉద్యోగ, ఆరోగ్య భద్రతకు నోచుకోకుండా గాలిలో దీపంలా తమ భాద్యతలను భాద్యతాయుతంగా నిర్వర్థిస్తున్నను తమ పట్ల ఎందుకు వివక్ష చూపుతున్నారో భోదపడడం లేదని దుయ్యబట్టారు.ఆలాగే కరోనా విజృంభణ సమయంలో ప్రాణాలకు తెగించి కుటుంబాలకు దూరమై సేవలందించామని, ప్రస్తుతం అత్యధికంగా పని వత్తిడి ఉన్నను దానిని అధిగమించి ప్రజల ఆరోగ్య భద్రతను పరిరక్షించే దిశగా పని చేస్తున్నామని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ విషయంలో తమ పాత్రను గుర్తించి 1. వైద్యుల మాదిరిగా తమకు వెయిటేజ్ ఇచ్చి తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని, 2. సమాన పనికి సమాన వేతనం వర్తింపజేసి పేస్కేల్ తోపాటు ఎచ్అర్ఏ, డీఏ సదుపాయాలను కల్పించాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన180 రోజుల ప్రసూతి సెలవుల సదుపాయం కల్పించాలని డిమాండ్




చేసారు. తమ అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులను మానవతా దృక్పధంతో ఆలోచించి తమ ఆర్థిక స్థితి గతులానుసారం తమకు న్యాయచేయాలను డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్ఎచ్ఎం ల్యాబ్ టెక్నిషియన్ల అసోసియేషన్ వర్కింగ్ ప్రసిడెంట్ అబ్దుల్ సమీ, ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్, కోశాధికారి.కే.తిర్మల్ రెడ్డి, పార్మసిస్ట్ అనిల్ కుమార్, ఆయూష్ కాంపొండర్ జయ,తో పాటు 510 జీఓ క్రిందకు వచ్చే ల్యాబ్ టెక్నిషియన్లు, పార్మసిస్టులు,స్టాప్ నర్సులు,ఆయూష్ కంపొండర్లు పాల్గోన్నారు.

# నా మీటింగ్‌లో కూర్చున్న వ్యక్తిని తీసుకెళ్లి ఎమ్మెల్సీ ఇచ్చారు

గన్నవరం (ప్రశ్న న్యూస్) టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకు గన్నవరంలో జనం బ్రహ్మరథం పట్టారు. 190వ రోజు యువగళం పాదయాత్ర గన్నవరం నియోజకవర్గం నిడమానూరు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర గూడవల్లి సెంటర్, కేసరపల్లి, గన్నవరం ఎయిర్ పోర్టు, గన్నవరం చెరువు, గాంధీబొమ్మ సెంటర్ మీదుగా చినఅవుటపల్లిలోని విడిది కేంద్రానికి చేరుకుంది. యువనేత వెంట నూతనంగా పార్టీలో చేరిన యార్లగడ్డ వెంకట్రావుతో పాటు ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ సీనియర్ నేతలు కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణ, పంచుమర్తి అనూరాధ, బోండా ఉమ తదితరులు ఉన్నారు. అంతకుముందు, నిడమానూరు శివారు క్యాంప్ సైట్ లో బీసీ సామాజికవర్గ ప్రతినిధులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు.

## అందుకే జగన్ కు భయం

జగన్ బీసీల గురించి మాట్లాడుతున్నాడు అంటే దానికి కారణం తెలుగుదేశం పార్టీనే. చిత్తూరు జిల్లాలో నా మీటింగ్ లో కూర్చున్న వ్యక్తిని తీసుకెళ్ళి ఎమ్మెల్సీ ఇచ్చాడు. టీడీపీ బీసీల వేదిక, అందుకే జగన్ కి భయం. జగన్ రజక సోదరులకు ఎమ్మెల్సీ ఇస్తానని మోసం చేసాడు. టీడీపీ హామీ ఇవ్వక పోయినా దువ్వారపు రామారావు గారికి ఎమ్మెల్సీ ఇచ్చి న్యాయం చేసింది. వైసీపీ వాళు దోబీ ఘాట్లను కూడా కబ్జా చేస్తున్నారు. టిడిపి హయాంలో దోబి ఘాట్లు అభివృద్ధి చేశాం.

## మేం ఆ తప్పు చేయం

బీసీలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది, కీలకమైన పదవులు, శాఖలు ఇచ్చింది టీడీపీ. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు, జనతా వస్త్రాలు, ఆదరణ పథకం పెట్టింది టీడీపీ. జగన్ సంక్షేమ కార్యక్రమాలకు ఇచ్చే నిధులు బీసీల ఖాతాలో రాస్తున్నాడు. మేము ఆ తప్పు చెయ్యం. బీసీలను పేదరికం నుండి బయటకు తీసుకొచ్చే విధంగా సబ్సిడీ రుణాలు ఇస్తాం. టీడీపీ హయాంలో కుల వృత్తులను కాపాడటానికి ఆదరణ పథకం అమలు చేశాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తాం.

## జగన్ వచ్చాడు.. పదవులన్నీ ఆ సామాజిక వర్గానికే ఇచ్చాడు

జగన్ అధికారంలోకి వచ్చాక కీలక పదవులు అన్ని ఒకే సామాజిక వర్గానికి ఇచ్చారు. బీసీలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. బీసీలపై 26 వేల తప్పుడు కేసులు బనాయించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. న్యాయ పోరాటానికి అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుంది.

జగన్ పాలనలో బీసీలకు 10 శాతం రిజర్వేషన్లు రద్దు చేశాడు. టీడీపీ హయాంలో అన్ని కీలక పదవులు బీసీలకు ఇచ్చాం. ఒక్కసారి బీసీలు అంతా ఆలోచించాలి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదరణ పథకం తీసుకొస్తాం. కుల వృత్తులు కాపాడటమే లక్ష్యంగా నైపుణ్య శిక్షణ, అధునాతన పనిముట్లు అందజేస్తాం.

## మేం వచ్చాక నీరా కేఫ్ లు ప్రారంభిస్తాం

దేవాలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మణులను రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చి జగన్ మోసం చేశాడు. అలాగే ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేసే వారిని కూడా రెగ్యులరైజ్ చేస్తానని మోసం చేశాడు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

దేవాలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం తలనీలాలపై వచ్చే ఆదాయంలో పది శాతం నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఖర్చు చేస్తాం. జగన్ పాలనలో గీత కార్మికులు సంక్షోభంలో ఉన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రన్న మా పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేస్తాం. నీరా కేఫ్ లు ప్రారంభిస్తాం. లిక్కర్ షాపుల్లో వాటా కల్పిస్తాం.

## చేతివృత్తుల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించిన లోకేశ్

నిడమానూరు శివారు క్యాంప్ సైట్ లో బీసీ సామాజికవర్గం ప్రతినిధులతో లోకేశ్ ముఖాముఖి సందర్భంగా వివిధ చేతివృత్తిదారులు తాము తయారుచేసే వస్తువుల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కుల వృత్తుల వారీగా ఉత్పత్తులను ఆసక్తిగా తిలకించిన లోకేశ్, వారు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రజక, నూర్ బాషా - దూదేకుల, కుమ్మరి, నాయి బ్రాహ్మణ, ఎం. బి. సి, మహేంద్ర, యాదవ, మత్స్యకార, ముదిరాజ్, వడ్డెర, విశ్వ బ్రాహ్మణ, సగర, కలంకారీ, చేనేత కుల వృత్తుల ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ప్రతి స్టాల్ దగ్గరా ఆగి వారు ఎదుర్కుంటున్న సమస్యలు తెలుసుకున్న లోకేశ్ టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చెయ్యాల్సిన సంక్షేమ కార్యక్రమాల గురించి కులవృత్తిదారుల అభిప్రాయాలను తీసుకున్నారు.

## హెచ్ సీఎల్ కంపెనీ వద్ద లోకేశ్ సెల్ఫీ ఛాలెంజ్

ఉమ్మడి కృష్ణా జిల్లాలో యువగళం పాదయాత్ర కొనసాగిస్తున్న నారా లోకేశ్ హెచ్ సీఎల్ కంపెనీ వద్ద సెల్ఫీ తీసుకుని వైసీపీ ప్రభుత్వానికి చాలెంజ్ విసిరారు.

“ఇది కృష్ణాజిల్లా గన్నవరం సమీపంలోని కేసరపల్లి వద్ద 2018లో నేను ఐటీ మంత్రిగా ఉన్నపుడు తెచ్చిన హెచ్ సీఎల్ సాఫ్ట్ వేర్ కంపెనీ. రూ.750 కోట్లతో ఏర్పాటైన ఈ సంస్థ 10 వేల మందికి ఉద్యోగాలు కల్పించే సామర్థ్యంతో ఏర్పాటైంది. జగన్ మాదిరి మేం చదువుకున్న యువతతో చేపల దుకాణాలు, మటన్ మార్టులు పెట్టించలేదు, గంజాయి బానిసలుగా మార్చి మత్తులో ముంచలేదు. రాష్ట్రంలో వేలాది మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలను జె-ట్యాక్స్ కోసం పక్క రాష్ట్రాలకు తరిమేయలేదు. అభివృద్ధికి బ్రాండ్ చంద్రబాబుగారైతే, అరాచకానికి, విధ్వంసానికి కేరాఫ్ జగన్మోహన్ రెడ్డి!” అంటూ లోకేశ్ విమర్శలు గుప్పించారు.

# కేసీఆర్ ఓటమిని ఒప్పుకున్నట

ఇంత మంది ఎమ్మెల్యేలను గెలిపించే నాయకుడు రెండు చోట్ల గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేయడం ఏంటని ప్రశ్నించారు. అంటే పరోక్షంగా కేసీఆర్ తన ఓటమిని ఒప్పుకుంటున్నారని అన్నారు. గతంలో ఎన్టీఆర్‌ను కల్వకుర్తిలో ఓడించారని, ఇప్పుడు కేసీఆర్‌ను గజ్వేల్‌లో, కామారెడ్డిలో ఓడిస్తారని రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాపై, కేసీఆర్ పై విమర్శలు చేశారు. చాలా మంచి ముహూర్తం ఉందని.. అందుకే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తున్నామని కేసీఆర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ, అభ్యర్థుల జాబితా విడుదల చేయకుండా ఆ సమయానికి లిక్కర్ షాపుల టెండర్ల ప్రక్రియకు లక్కీ డ్రా చేయడం మొదలుపెట్టారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో మోసపోయిన సిట్టింగ్ ఎమ్మెల్యేలు కేసీఆర్‌పై తిరగబడాలని రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు. బీఆర్ఎస్ లో మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మైనంపాటి హన్మంతరావు లాంటి తిరుగుబాటు నేతలు మరింత మంది బయటకు వస్తారని అన్నారు. గజ్వేల్‌లో గెలుస్తానన్న నమ్మకం లేకపోవడం వల్లే కేసీఆర్ కామారెడ్డికి మారనారని అన్నారు. ఆయనపై ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా అనుభవం ఉన్న షబ్బీర్ అలీ పోటీ చేసి కచ్చితంగా గెలుస్తారని రేవంత్ రెడ్డి చెప్పారు. తనకు అనుకూలంగా లేని మీడియా సంస్థలపై ఉక్కుపాదం మోపడం సీఎం కేసీఆర్ దొరతనానికి నిదర్శనం అని రేవంత్ రెడ్డి అన్నారు. 2014లో మీడియా ఛానళ్ల బహిష్కరణను వ్యతిరేకిస్తూ ఆల్ పార్టీ మీటింగ్ పెట్టాలన్న వాదన దగ్గరి నుంచే కేసీఆర్ తనను శత్రువులా చూస్తున్నారని రేవంత్ గుర్తు చేశారు. ప్రజల పక్షాన నిలబడే ఛానళ్లను, పత్రికలను వ్యతిరేకించడం కేసీఆర్‌కు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో 3.06 కోట్ల మంది ఓటర్లు

రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,06,42,333గా ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. ఇందులో 1.53 కోట్ల మంది పురుషులు, 1.52 కోట్ల మంది మహిళలు, ఇతరులు 2,133 మంది ఉన్నారు. రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 35,356 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 2,742 మంది ఎన్నారైలు, సర్వీస్ ఓటర్లు 15వేలకు పైగా ఉన్నారు. 18 నుండి 19 ఏళ్ల వయస్సు మధ్య ఉన్నవారు

4,76,597 మంది ఉన్నారు. జనవరిలో ప్రకటించిన ఓటరు జాబితా ప్రకారం ఓటర్ల సంఖ్య 2.99 కోట్లు. ఆ తర్వాత 8 లక్షలకు పైగా ఓటర్లు నమోదు చేసుకున్నారు. కోటి మందికి పైగా తొలగించారు. ముసాయిదాపై సెప్టెంబర్ 19న అభ్యంతరాలు, వినతులు సమర్పించవచ్చునని సీఈవో తెలిపారు. అర్హత ఉండి, ఓటు హక్కు లేనివారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో 40 లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అత్యధికంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3.56 లక్షలు, అత్యల్పంగా చార్మినార్‌లో 2.16 లక్షల మంది ఓటర్లు ఉన్నారు.

# రేసు గుర్రాలు రెడీ

బదులు ఆయన కుమారుడు సంజయ్‌కు కేటాయించారు) స్థానాల్లో అభ్యర్థులను మార్చారు. నర్సాపూర్, జనగామ, నాంపల్లి, గోషామహల్ సీట్లు పెండింగ్‌లో పెట్టారు. వేములవాడలో చెన్నమనేని పౌరసత్వ వివాదం నడుస్తోందని.. అందుకే ఆయనకు టికెట్ ఇవ్వలేకపోతున్నామన్నారు. ఆయన చాలా మంచి వ్యక్తి అయినా సరే నిరాకరించటం తప్పటం లేదన్నారు. వేములవాడ టికెట్ చల్మెడ లక్ష్మీనరసింహకు కేటాయించామన్నారు. హుజూరాబాద్ టికెట్ పాడి కౌశిక్ రెడ్డికి ఇచ్చామన్నారు. దుబ్బాక నుంచి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పోటీ చేస్తారన్నారు. టికెట్ రానంత మాత్రాన హడావుడి పడి భవిష్యత్తు పాడు చేసుకోవద్దని.. పార్టీ మారకుండా అభ్యర్థులను గెలిపించుకోవాలని నేతలకు సూచించారు.

## బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితా

### ఉమ్మడి ఆదిలాబాద్ (10)

మంచిర్యాల- నడిపెల్లి దివాకర్ రావు, చెన్నూరు- బాల్క సుమన్, ఆదిలాబాద్ - జోగు రామన్న, బోథ్ - అనిల్ జాదవ్, ఆసిఫాబాద్- కోవా లక్ష్మి, నిర్మల్- అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి, ముథోల్ - గడ్డిగారి విఠల్ రెడ్డి, ఖానాపూర్- బుక్యా జాన్సన్ రాథోడ్ నాయక్, సిర్పూర్- కోనేరు కోనప్ప, బెల్లంపల్లి - దుర్గం చిన్నయ్య.

### ఉమ్మడి నిజామాబాద్ (9)

ఆర్మూర్- ఆశన్నగారి జీవన్ రెడ్డి, బోధన్- మహ్మద్ షకీల్ అమీర్, బాన్సువాడ- పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్- గణేష్ బిగాలా, నిజామాబాద్ రూరల్ - బాజిరెడ్డి గోవర్దన్ రెడ్డి, బాల్కొండ- వేముల ప్రశాంత్ రెడ్డి, ఎల్లారెడ్డి- జాజల సురేందర్, కామారెడ్డి- కేసీఆర్ జుక్కల్ - హనుమంత్ షిండే.

### కరీంనగర్ (13)

ధర్మపురి- కొప్పుల ఈశ్వర్, కరీంనగర్- గంగుల కమలాకర్, సిరిసిల్ల- కేటీ రామారావు, మానుకొండూరు- ఎరుపుల బాలకిషన్ (రసమయి)

రామగుండం- కోరుకంటి చందర్, కోరుట్ల- డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, హుస్నాబాద్- ఒడితల సతీష్ కుమార్, వేములవాడ- చల్మెడ లక్ష్మీనరసింహారావు, హుజూరాబాద్- పాడి కౌశిక్ రెడ్డి, జగిత్యాల - డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, చొప్పదండి- సుంకె రవిశంకర్, పెద్దపల్లి- దాసరి మనోహర్ రెడ్డి, మంథని- పుట్టా మధు.

### మెదక్ (10)

సిద్దిపేట- తన్నీరు హరీష్ రావు, దుబ్బాక- కొత్త ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్- చంద్రశేఖర రావు (కేసీఆర్), పఠాన్‌చెరు- గూడెం మహిపాల్ రెడ్డి, నారాయణఖేడ్ -మహారెడ్డి భూపాల్ రెడ్డి, ఆందోల్ - చంటి క్రాంతి కిరణ్, మెదక్ - పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ - పెండింగ్, జహీరాబాద్ - కొనింటి మాణిక్ రావు, సంగారెడ్డి- చింతా ప్రభాకర్.

### రంగారెడ్డి జిల్లా (14)

మేడ్చల్- చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి- మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లాపూర్- కేపీ వివేకానంద్, కూకట్‌పల్లి- మాధవరం కృష్ణారావు, ఇబ్రహీంపట్నం- మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎల్బీనగర్- దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మహేశ్వరం- సబితా ఇంద్రారెడ్డి, శేరిలింగంపల్లి- అరికెపూడి గాంధీ, వికారాబాద్- మెతుకు ఆనంద్, తాండూరు- పైలెట్ రోహిత్ రెడ్డి, ఉప్పల్ - బండారు లక్ష్మారెడ్డి, రాజేంద్రనగర్ - తొల్కంటి ప్రకాశ్ గౌడ్, పరిగి- కొప్పుల మహేష్ రెడ్డి, చేవెళ్ల - కాలే యాదయ్య.

### హైదరాబాద్ (15)

నాంపల్లి- పెండింగ్, గోషామహల్- పెండింగ్, ముషీరాబాద్- ముఠా గోపాల్, ఖైరతాబాద్- దానం నాగేందర్, జూబ్లీహిల్స్- మాగంటి గోపీనాథ్, సనత్ నగర్- తలసాని శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్- టి. పద్మారావు గౌడ్, యాకత్‌పురా- సామ సుందర్ రెడ్డి, చార్మినార్ - ఇబ్రహీం లోడి, బహదూర్ పుర- అలీ బక్రీ, చంద్రాయణగుట్ట -ఎం. సీతారాం రెడ్డి, కంటోన్మెంట్ - జి. లాస్య నందిత, కార్వాన్ - ఐందల కృష్ణయ్య, మలక్‌పేట - తీగల అజిత్ రెడ్డి, అంబర్ పేట- కాలేరు వెంకటేష్.

### మహబూబ్‌నగర్ (14)

నారాయణ పేట్ -ఎస్. రాజేందర్ రెడ్డి, కొడంగల్- పట్నం నరేందర్ రెడ్డి, జడ్చర్ల- చర్లకోల లక్ష్మారెడ్డి, మహబూబ్‌నగర్- వి. శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర- ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మక్తల్- చిట్టెం రామ్మోహన్ రెడ్డి, వనపర్తి- సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాగర్ కర్నూల్- మర్రి జనార్దన్ రెడ్డి, గద్వాల- బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ -వీఎం. అబ్రహం, అచ్చంపేట- గువ్వల బాలరాజు, షాద్ నగర్ - వై. అంజయ్య, కొల్హాపూర్ - బీరం హర్షవర్ధన్ రెడ్డి, కల్వకుర్తి- జి. జైపాల్ యాదవ్.

### నల్గొండ (12)

సూర్యాపేట- గుంటకండ్ల జగదీష్ రెడ్డి, నల్గొండ- కంచర్ల భూపాల్ రెడ్డి, హుజూర్‌నగర్- శానంపూడి సైదిరెడ్డి, భువనగిరి- పైళ్ల శేఖర్ రెడ్డి, నకిరేకల్- చిరుమర్తి లింగయ్య, తుంగతుర్తి- గాదరి కిషోర్, ఆలేరు- గొంగిడి సునీత, మునుగోడు- కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నాగార్జునసాగర్ - నోముల భగత్, దేవరకొండ- రమావత్ రవీంద్ర కుమార్, మిర్యాల గూడ- నల్లమోతు భాస్కర్ రావు, కోదాడ- బొల్లం మల్లయ్య యాదవ్.

### ఖమ్మం (10)

పినపాక- రేగా కాంతారావు, కొత్తగూడెం- వనమా వెంకటేశ్వరరావు, అశ్వరావుపేట- మెచ్చా నాగేశ్వర్ రావు, భద్రాచలం- తెల్లం వెంకట్రావ్, ఇల్లందు- బానోతు హరిప్రియ నాయక్, ఖమ్మం- పువ్వాడ అజయ్, పాలేరు- కందాల ఉపేందర్ రెడ్డి, సత్తుపల్లి- సండ్ర వెంకట వీరయ్య, వైరా - బానోత్ మదన్ లాల్, మధిర - లింగాల కమల్ రాజ్.

### ఉమ్మడి వరంగల్ (12)

పాలకుర్తి -ఎర్రబెల్లి దయాకర్ రావు, నర్సంపేట- పెద్ది సుదర్శన్ రెడ్డి, పరకాల -చల్ల ధర్మారెడ్డి, వరంగల్ పశ్చిమ- దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ తూర్పు- నన్నపునేని నరేందర్, స్టేషన్ ఘనపూర్- కడియం శ్రీహరి, జనగాం- పెడింగ్, వర్ధన్నపేట- ఆరూరి రమేష్, భూపాలపల్లి- గండ్ర వెంకట రమణారెడ్డి, మహబూబాబాద్ -బానోతు శంకర్ నాయక్, డోర్నకల్ - రెడ్యా నాయక్, ములుగు- బి.నాగజ్యోతి.

# కన్నడనాట మరో రాజకీయ తుఫాను.?

పేర్కొన్నారు. ఇదే సమయంలో జేడీఎస్ నేత అయనూర్ మంజునాథ్‌తో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, తనతో మంజునాథ్ భేటీపై డీకే స్పందిస్తూ తనను ఎంతో మంది కలుస్తుంటారని, వాటి వెనుక కారణాలను వివరించలేనని అన్నారు. ‘ఆపరేషన్ హస్తం’తో బీజేపీ నాయకులు, ఎమ్మెల్యేలను తిరిగి కాంగ్రెస్ గూటికి తీసుకొచ్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌గా పేర్కొంటున్నారు. 2019లో ‘ఆపరేషన్ కమలం’తో 17 మంది కాంగ్రెస్, జేడీ (ఎస్) ఎమ్మెల్యేలను బీజేపీ ఆకర్షించగా దీనికి ప్రతీకారంగా ‘ఆపరేషన్ హస్తం’ను కాంగ్రెస్ పార్టీ చేపట్టినట్టు ప్రచారం సాగుతోంది. ఆపరేషన్ కమలంతో కర్ణాటకలో కాంగ్రెస్- జేడీ (ఎస్)ల సంకీర్ణ ప్రభుత్వం కూలిపోయింది. చాలా మంది బీజేపీ ఎమ్మెల్యేలు, నేతలతో కాంగ్రెస్ నాయకులు సంప్రదింపులు జరుపుతున్నట్టు ప్రచారం జరుగుతుండటంతో కమలనాథులు అప్రమత్తమయ్యారు. తమ ఎమ్మెల్యేలు చేజారకుండా ప్రయత్నాలు ప్రారంభించింది. రెండు రోజుల కిందట బీజేపీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు శివరాం హెబ్బార్, మునిరత్నలతో మాట్లాడానని మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై చెప్పారు. వారు పార్టీని వీడేది లేదని స్పష్టంగా చెప్పారని అన్నారు. స్థానిక సమస్యలను మా పార్టీ అధ్యక్షుడి దృష్టికి తీసుకువెళ్లామని, వాటిని పరిష్కరించి ఐక్యంగా ఉంటామని పేర్కొన్నారు. ‘ఆపరేషన్ హస్తం’పై మాజీ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీటీ రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి తాట ఎలా తీయాలో తమకు తెలుసని వ్యాఖ్యానించారు. సీటీ రవి వ్యాఖ్యలకు శివకుమార్ స్పందిస్తూ ‘తాట తీస్తానని బెదిరిస్తున్నారు. మీరు (బీజేపీ) కాంగ్రెస్, జేడి (ఎస్) ఎమ్మెల్యేలను తీసుకెళ్లినప్పుడు ఏమి జరిగింది? ఎదుటివారిపై బెదిరింపులకు పాల్పడినప్పుడు వారిని కూడా ఎలా బెదిరించాలో తెలుసు. మీరు మీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సంకీర్ణ ప్రభుత్వాన్ని పడగొట్టారు’ అని కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్‌లోకి రావాలని తాను ఎవరినీ పిలవడం లేదని, ఇప్పుడు మా పార్టీలో ఎవరూ చేరాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

# చంద్రయాన్-2 ఆర్బిటర్‌తో చంద్రయాన్-3 ల్యాండర్ అనుసంధానం

ఇస్రో ట్వీట్ చేసింది. చంద్రయాన్ 3 ల్యాండర్ మాడ్యుల్‌కు చంద్రయాన్ 2 ఆర్బిటర్ స్వాగతం పలికిందన్నది ఆ ట్వీట్ సారాంశం. స్వాగతం.. మిత్రమా! చంద్రయాన్-2 ఆర్బిటర్ చంద్రయాన్-3 ల్యాండర్ మాడ్యుల్‌ను స్వాగతిస్తోంది. ప్రస్తుతం ఈ రెండింటి మధ్య పరస్పర సమాచార మార్పిడి జరుగుతోంది. డేటాను ఎక్స్ఛేంజ్ చేసుకుంటున్నాయి. ల్యాండర్ మాడ్యుల్‌ను చేరుకునేందుకు బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రానికి ఇప్పుడు మరిన్ని దారులు ఉన్నాయి అని ఇస్రో ట్వీట్ చేసింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం జగన్ గుడ్‌న్యూస్

సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల బాగు కోరే ప్రభుత్వంగా జీపీఎస్ తీసుకొచ్చామని గుర్తు చేశారు. రేపో ఎల్లుండో దీనిపై ఆర్డినెన్స్ వస్తుందని తెలిపారు.

## ఉద్యోగుల బాగు కోసమే జీపీఎస్

నిజాయితీగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించామన్నారు సీఎం జగన్. దేశంలోని రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే తపన ఉన్న వ్యక్తిగా ఉద్యోగుల బాధను తీర్చానని వివరించారు. అందుకే గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ తీసుకొచ్చామని ఇది దేశానికే ఆదర్శంగా మారుతుందన్నారు.

## వ్యవస్థలను బాగు చేస్తున్నాం

గత ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేసిందని వాటిని గాడిలో పెడుతూనే పాలన సాగిస్తున్నామన్నారు సీఎం. ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి అన్నింటినీ గత పాలకులు నాశనం చేశారన్నారు. ఏడు నియోజకవర్గాలకు ఒక కలెక్టర్, ఎస్పీ ఉండేలా కొత్తగా జిల్లాలు ఏర్పాటు చేసినట్టు వివరించారు. అన్ని జిల్లాల్లో ప్రభుత్వం యంత్రాంగం విస్తరిస్తోందని పేర్కొన్నారు. వాటితో గత పాలకులు పక్కన పడేసిన సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు.

## మొదటి వారంలోనే జీతాలు

గత ప్రభుత్వం ఉద్యోగుల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని విమర్శించారు సీఎం జగన్. పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచామి వివరించారు. గత ప్రభుత్వం ఎన్నికలకు 6 నెలల ముందు ఉద్యోగులను మభ్యపెట్టిందని వరాలు ప్రకటించిందన్నారు. తాము అన్ని వర్గాల ఉద్యోగులకు జీతాలు పెంచామన్నారు. నెల మొదటి వారంలోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తూ అండగా నిలుస్తున్నామని వివరించారు. వాలంటీర్, సచివాలయాల ఏర్పాటుతో ఉద్యోగులపై ఒత్తిడిని తగ్గించామని తెలిపారు. దీంతోపాటు దళారీ వ్యవస్థకు చెక్ పెట్టగలిగామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాలపై మమకారం ఉన్న ప్రభుత్వం తమదని చెప్పుకొచ్చారు.

## ప్రజాప్రభుత్వం మాది

కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇచ్చామని తెలిపిన జగన్ 10వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామని వివరించారు. కారుణ్య నియామకాల్లో పారదర్శకత పాటిస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా తీసుకెళ్తున్న ప్రజా ప్రభుత్వం తమదన్నారు. తమకు ప్రజలకు మధ్య ఉద్యోగులే వారధులని అభిప్రాయపడ్డారు. అలాంటి వారి భవిష్యత్ ప్రభుత్వానిదేనన్నారు. ఏ ప్రభుత్వంతో పోల్చినా అందరికంటే మిన్నగా ఉన్నామని తెలిపారు.

## దసరాకు డీఏ

పెండింగ్‌లో ఉన్న డీఏను దసరా కానుకగా అందిస్తామన్నారు సీఎం జగన్. జన్మభూమి కమిటీల పేరుతో చంద్రబాబు అడ్డగోలుగా దోచుకున్నారని విమర్శించారు. మొక్కుబడిగా కొన్ని ఉద్యోగాలు విదిల్చారని ఆరోపించారు. తానంటే చంద్రబాబుకు ఆయనకు మద్దతు తెలిపే వర్గానికి కడుపు మంట అన్నారు. ఉద్యోగులకు చంద్రబాబు ఏమైనా మంచి చేయగలరా అని ఉద్యోగులు ఆలోచించుకోవాలని అని పిలుపునిచ్చారు. ఉద్యోగుల్లో కొందరే మంచివాళ్లను మిగతా వాళ్లంతా లంచగొండులుగా చంద్రబాబు వక్రీకరించారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నప్పుడు ఏ వర్గాన్ని కూడా చంద్రబాబు పట్టించుకోలేదన్నారు.

# జగన్ ప్రభుత్వంపై బండి సంజయ్ విమర్శలు

హామీ ఇచ్చిన జగన్ మద్యం బాండ్లు రిలీజ్ చేస్తారా అని బండి సంజయ్ ప్రశ్నించారు. మద్య నిషేదం ఎందుకు అమలు చేయలేదని జగన్ ను ఆయన ప్రశ్నించారు. మద్యం పై జగన్ ప్రభుత్వం చెబుతున్న మాటలకు చేస్తున్న పనులకు పొంతన లేదని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో మద్య పాన నిషేధంపై ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ప్రజలు హర్షించలేని స్థితికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పడిపోయిందని వ్యాఖ్యానించారు. అందులో తెలుగు రాష్ట్రాలు పోటీ అవినీతిలో, అప్పుల్లో, అరాచకాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయని బండి సంజయ్ అన్నారు. దొంగ ఓట్లతో మళ్లీ గెలిచేందుకు జగన్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇప్పుడున్న ఆంధ్రప్రదేశ్ మాదిరిగా దేశంలోనూ ఆనాడు భారతీయ జనతా పార్టిని హేళన చేశారని, ఇప్పుడు ఏమైందని ఆయన ప్రశ్నించారు. హేళన చేసిన పార్టీలే నామరూపాల్లేకుండా పోయాయని అన్నారు. కేంద్రమే దిక్కు ఆంధ్రప్రదేశ్ లో అంతో ఇంతో ప్రజలకు మేలు జరుగుతోందంటే, కేంద్ర ప్రభుత్వం కారణమని చెప్పారు. కేంద్రం నుంచి వచ్చే నిధులతోనే తెలుగు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయని బండి సంజయ్ అన్నారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు అవినీతిలో, అప్పుల్లో, అరాచకాల్లో పోటీ పడి దోచుకుంటున్నాయని ధ్వజమెత్తారు. డ్రగ్స్, గంజాయి, మద్యం, భూకబ్జాల దందాలతో దోచుకుతింటున్నారని, ఆంధ్రప్రదేశ్ లో అవినీతి, అరాచక ప్రభుత్వం రాజ్యమేలుతోందని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రస్తుత ప్రభుత్వాలను కూకటి వేళ్లతో పెకిలించాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. దొంగ ఓట్లపై విమర్శలు వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదనే భావన ప్రజల్లో నెలకొందన్నారు బండి సంజయ్. అయినా మళ్లీ అధికారంలోకి రావాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అడ్డదారులు తొక్కుతోందని ఆరోపించారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 10 వేల ఓట్లకు పైగా నకిలీ ఓట్లను నమోదు చేసే పనిలో నిమగ్నమైందని బండి సంజయ్ అన్నారు.

కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఈ విషయంపై చాలా సీరియస్ గా ఉందన్నారు. అనంతపురం జడ్పీ సీఈవోను సస్పెండ్ చేసిందని గుర్తు చేశారు. బీజేపీ శ్రేణులంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. టీటీడీ ఛైర్మన్ కు పుష్ప సినిమా చూపించండి ఏపీలో హిందూ మతంపై పెద్ద ఎత్తున దాడి జరుగుతోందని, తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల్లో అడగడుగునా ఆందోళన సృష్టిస్తూ రాకుండా చేస్తున్నారని ఆరోపించారు. భక్తులను కాపాడలేక కర్రలిస్తారా అని నిలదీశారు. వెంకటేశ్వర స్వామిని అవమానిస్తే పుట్ట గతులుండవనే సంగతి గుర్తుంచుకోవాలన్నారు. కొత్తగా నియమితులైన తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ కుమార్తె పెళ్లి క్రైసవ ఆచార పద్ధతిలో చేసిన మాట నిజంకాదా అని ప్రశ్నించారు. తాను నాస్తికుడని ఛైర్మన్ గతంలో చెప్పలేదా అని నిలదీశారు. సిగ్గు లేకుండా తిరుమలతో అడవులున్న విషయమే తెలియదని టీటీడీ ఛైర్మన్ చెబుతున్నారని, ఆయనకు “పుష్ప” సినిమా చూపించాలేమోనని ఎద్దేవా చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వం పై నమ్మకంతోనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్డీఏలో చేరారని, ఆయన ప్రజాభిమానం ఉన్న నేతగా అభివర్ణించారు. ప్రజా సమస్యల పై జనంలోకి వెళుతుంటే ఆయనను అడ్డుకోవడం దారుణమని బండి అన్నారు.

# కేసీఆర్‌కు దమ్ముంటే.?

రాష్ట్రానికే ముఖ్యమంత్రిని అనే అహంకారంలో గజ్వేల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అన్న సంగతి కేసీఆర్ ఏనాడో మరిచిపోయారంటూ షర్మిల ధ్వజమెత్తారు. ‘కేసీఆర్‌కు నిజంగా దమ్ముంటే తన పరిపాలన మీద తనకు నమ్మకం ఉంటే, సొంత నియోజకవర్గం గజ్వేల్ నుంచే గెలిచి చూపించాలి’ అంటూ ఆమె సవాల్ చేశారు. ‘స్వయానా ముఖ్యమంత్రికే సొంత నియోజకవర్గంలో గెలుస్తాననే దమ్ము లేదు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావు అనడానికి ఇదే సంకేతం. దొర గారు ఇన్నాళ్లూ గజ్వేల్ ప్రజలను కలిసింది లేదు. వాళ్ల గోసలు తెలుసుకున్నది లేదు. పేరుకు ముఖ్యమంత్రి నియోజకవర్గమైనా డబుల్ బెడ్ రూం ఇండ్లు రాకపాయే. దళిత బంధు అందకపాయే. ఇక దొర గజ్వేల్‌లో చూపెట్టే అభివృద్ధి అంతా ఖాళీ బిల్డింగులే’ అంటూ వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు. సీఎం కేసీఆర్ గత రెండు పర్యాయాలుగా (2014, 2018) గజ్వేల్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి పోటీ చేశారు.

అయితే, ఈసారి గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నియోజకవర్గం నుంచి కూడా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమైన నేతలు ఒకటి కంటే ఎక్కువ స్థానాల్లో పోటీ చేసే సంప్రదాయం రాజకీయాల్లో ఎప్పటి నుంచో ఉంది. ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు లాంటి మాజీ ప్రధానులే రెండు స్థానాల నుంచి పోటీ చేసిన ఘటనలు భారత రాజకీయాల్లో ఉన్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం అమేథీ (యూపీ), వయనాడ్ (కేరళ) రెండు స్థానాల నుంచి పోటీ చేసి వయనాడ్‌లో గెలిచారు. అయితే, విపక్షాలు మాత్రం కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు కురిపిస్తున్నాయి. గజ్వేల్ స్థానం నుంచి సీఎం కేసీఆర్‌పై పోటీ చేస్తానని బీజేపీ నేత ఈటల రాజేందర్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. కిందటిసారి కేసీఆర్ సమీప ప్రత్యర్థి, ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ నేత వంటేరు ప్రతాప రెడ్డి బీజేపీతో టచ్‌లో ఉన్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల కన్నుమూసిన ప్రజా యుద్ధనౌక గద్దర్ సైతం కేసీఆర్‌పై పోటీ చేస్తానని ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ నిర్ణయాన్ని విపక్షాల ఎత్తులను చిత్తు చేయాలనే వ్యూహంగా చూడవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.

ఇదిలా ఉండగా సీఎం కేసీఆర్‌ను కామారెడ్డి స్థానం నుంచి పోటీ చేయాలని అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే గంప గోవర్ధనే స్వయంగా ఆహ్వానించడం గమనార్హం. ఈ గడ్డతో కేసీఆర్‌కు ప్రత్యేక అనుబంధం ఉందని కేసీఆర్ పూర్వీకులు కామారెడ్డి ప్రాంతానికే చెందినవారని ఆయన అంటున్నారు. కేసీఆర్ ఒకవేళ రెండు స్థానాల నుంచి గెలిస్తే.. ఫలితాల తర్వాత 6 నెలల లోపు, ఒక స్థానానికి రాజీనామా చేసి, ఒకే స్థానానికి పరిమితమవ్వాల్సి ఉంటుంది. అప్పుడు ఆ రెండో స్థానానికి ఎన్నికల సంఘం ఉపఎన్నిక నిర్వహిస్తుంది.

# కవితక్కా.. మన పార్టీలో మహిళా సాధికారత ఏది.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మహిళ అభ్యున్నతే తమ సిద్ధాంతమని గొంతు చించుకుంటున్న పార్టీలు వచ్చే ఎన్నికల్లో ఎంత మంది మహిలకు అవకాశమిస్తున్నారో సమీక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే ఇటీవల కవితక్క మహిళా రిజర్వేషన్ల అంశాన్ని తెరమీదకు తెచ్చి చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తు కేంద్ర ప్రభుత్వం చట్టం చేసేంత వరకు పోరాటం ఆగదని, వెనక్కి తగ్గేదే లేదని, ఇది ఆరంభం మాత్రమే అని శపథం చేసారు. అలాగే రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలను సమన్వయం చేసుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తు ప్రపంచంలోని అనేక దేశాల్లోని మహిళల భాగస్వామ్యంతో ముందుకు సాగుతామని ప్రకటించారు. మన దేశం కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే రాజకీయాల్లో మహిళలకు గణనీయమైన ప్రాతినిధ్యం ఎంతో అవసరం ఉందని గత మార్చి10న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన దీక్షలో కవితక్కశివమెత్తారు.మరి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల జాబితాను అన్ని పార్టీల కన్న ముందు విడుదల చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్దమవుచున్న సమయంలో ఈ జాబితాలో ఎంతమంది సిట్టింగులకు ఈసారి అవకాశం లభిస్తుందనే ఉత్కంఠ కొనసాగుతుండగా మరోపక్కా ఎంత మంది మహిళలు ఉంటారనేది ఆసక్తికరంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో (2018) మొత్తం 119 స్థానాల్లో కేవలం నలుగురు మహిళలకు మాత్రమే బీఆర్ఎస్ టికెట్లు ఇవ్వగా వారిలోఒకరు ఓడిపోగా ముగ్గురు గెలిచారు.

### కవితక్కా ఆదర్శంగా నిలుస్తారా.?

మహిళపట్ల అణచివేత ధోరణి పెరిగిపోతున్న నేటి పరిస్థితుల్లో గులాబీ బాస్ కుమార్తె కవిత గత మార్చిలో మహిళా రిజర్వేషన్ డిమాండ్‌ను తెరపైకి తీసుకొచ్చి అన్ని పార్టీల మహిళలకు తగిన అవకాశాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టం కోసం కేంద్రంలోని అధికార బీజేపీ చొరవ తీసుకోవాలంటు జంతర్ మంతర్‌లో దీక్ష కూడా నిర్వహించారు. ఈ దీక్షకు18 రాజకీయ పార్టీలు మద్దతు పలకగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు తేవాలని అన్ని పార్టీల నేతలకు ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత మార్చి 23న సోషల్ మీడియా వేదికగా "ఎంపవరింగ్ ఉమెన్ ఈజ్ ఎంపవరింగ్ ఇండియా" పేరుతో పోస్టర్‌ను సైతం విడుదల చేశారు. మహిళా రిజర్వేషన్ ఆవశ్యకతను వివరిస్తు జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని నిర్వహిస్తున్న కవితక్కా ఇప్పుడు సొంత బీఆర్ఎస్ పార్టీ అధినేతపై ఒత్తిడి తీసుకురావడంలో పూర్తిగా విఫలమైన్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చట్టం కోసం బీజేపీ చిత్తశుద్ధిని ప్రస్తావించే ముందు ఆదర్శంగా ఉండేలా బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకోవడంలో పూర్తిగా విఫలమైంది.

### "నినాదం" కేవలం మాటలకే పరిమితమా.?

గత తోమ్మిది సంవత్సరాలుగా మహిళా సాధికారతపై నిర్లక్ష్యం వహించి వారికి చట్ట సభల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వని గులాభి పార్టీ, పలువురి విమర్శల వల్ల వెనక్కి తగ్గి గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఅర్ఎస్ పార్టీ నుండి కేవలం నలుగురు మహిళలకు మాత్రమే అవకాశం కల్పించగా, తాజాగా 33 శాతం మహిళా రిజర్వేషన్ కోసం కవిత చొరవ తీసుకున్నందున ఈసారి ఆమె, తన తండ్రి, బీఅర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ను ఒప్పించి ఎంత మంది మహిళలకు అవకాశాలు కల్పిస్తారన్న చర్చలు జరుగుచున్నాయి. చట్టంతో సంబంధం లేకుండా తను ఎత్తుకున్న మహిళా రిజర్వేషన్ డిమాండ్ తో తన సొంత పార్టీ నుండే అమలుకు శ్రీకారం చుట్టి చిత్తశుద్ధిని చాటుకోవాలన్ని పలువురు అభిప్రాయాన్ని వ్యక్త చేస్తున్నారు. మొత్తం 119 స్థానాలున్న తెలంగాణ అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్ డిమాండ్‌కు అనుగుణంగా 40 మందికి టికెట్లు దక్కాల్సి ఉండగా కేవలం ఆ స్థాయిలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వకపోగా కేవలం 6 గురితో సరిపెట్టడంతో కవితక్కవన్ని ప్రగల్భాలేనా అన్ని, అసలు మహిళల పట్ల అమెకు ఉన్న చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుందని విమర్శలు గుప్పుమంటున్నాయి. దీంతో తన సొంత పార్టీలో తండ్రిని ఒప్పించి మహిళలకు న్యాయం చేయలేని కవితక్క ప్రపంచ వ్యాప్తంగా మహిళా ఉద్యమాలను తలకెత్తుకోవడం ఒక అవకాశవాదమని ఎద్దేవ చేస్తున్నారు.

### కేవలం 8 స్థానాలలోనే మార్పులు.?

సిట్టింగ్ ల అంచనాలను సైతం తలకిందుల చేసి కేవలం 8 స్థానాలలోనే అభ్యర్థుల మార్పుకు కేసీఅర్ మొగ్గు చూపారు. మహిళా రిజర్వేషన్ చట్టం కోసం డిమాండ్ చేస్తున్న కల్వకుంట్ల కవితక్కా చట్టంతో సంబంధం లేకుండా పార్టీ నుండే ఈ విధానాన్ని మొదలు పెట్టామనే సంప్రదాయానికి తెరతీసి ఇతర పార్టీలకు ఆదర్శంగా నిలుస్తారా అంటే తన డిమాండ్ కార్యరూపం దాల్చక పోవడంతో కవితక్కకు ఆపద వస్తేనే మహిళా బిల్లు, మహిళా సాధికారత దర్నాలు, గుర్తుకు వస్తాయి. ఈడీ విచారణలు, అరెస్ట్ ఆందోళన, రంజుమీదున్న సమయంలో ప్రజల దృష్టిని మళ్ళించి సానుభూతి పొందే కుట్రలో భాగమే మహిళా రిజర్వేషన్ అంశమని విమర్శలు గుప్పుమంటుండగా, ఆమె లేవనెత్తిన డిమాండ్ కేవలం మాటలకు, నినాదానికి మాత్రమే పరిమితమవుచు ఆచరణలోకి రాక ముందే చెత్త బుట్టపాలు కావడం నిజమైందని ఈ నినాధాన్ని అలాగే నిద్రావస్తలో పెట్టి మళ్ళీ ఈడీ విచారణ లేదా ఇతర ఆపదలు వస్తే మళ్ళీ ఈ మహిళా అంశాన్ని భుజానికి ఎత్తు కుంటుందని ఎద్దేవ చేస్తు ఎంతైనా కవితక్కా తెలంగాణ పెద్ద మహిళ కదా ఆ మాత్ర తెలంగాణ మహిళల సపోర్టు ఉండాలి కదా. మహిళా సాధికారతతోనే దేశం, సమాజం అభివృద్ధి చెందుతుందని, ప్రగతి పథంలో పయనిస్తుందని ఢిల్లీ జంతర్ మంతర్‌లో గర్జించిన నీకు తెలంగాణ మహిళలు నీవు చెప్పే సాధికారతకు పనికిరారా అక్కా అని ప్రశ్నిస్తున్నారు.మరి తెలంగాణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ ఎంతమంది మహిళలకు అవకాశం కల్పిస్తుందని ఆసక్తికరంగా ఎదురు చూసినప్పటికి తెలంగాణ అభివృద్ధి కేవలం పురుషులతోనే సాధ్యమని మహిళలకు అంత సీన్ లేదని చెప్పకనే చెప్పింది మన తెలంగాణ ఆడపడుచు కవితక్కా చట్టం ఉన్నా లేకపోయినా మహిళా సాధికారికత, రాష్ట్ర అభివృద్ధి పరస్పరం ఒకదానితో మరొకటి విడదీయలేని అంశాలన్న కవితక్కా ఉపన్యాసాలన్ని కేవలం మహిళల సెంటిమెంట్ రెచ్చగొట్టి సానుభూతి పొందేందుకే కాని మహిళలకు టికెట్లు ఇచ్చి ప్రోత్సహించి వారిని శాసన సభ్యులుగా చట్ట సభల్లోకి పంపడంలో కవిత ఏ మేరకు చొరవ తీసుకున్నారనేది తొలి జాబితా విడుదలతో స్పష్టమైంది. మహిళా రిజర్వేషన్ చట్టం వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా అన్ని పార్టీల నిర్బంధంగా అమలు చేయాల్సిందే.ఈ చట్టానికి ఏ పార్టీ అతీతం కాదు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అదే అమలవుతున్నది. కానీ చట్టం లేదన్న కారణంతో మహిళలకు టికెట్లు ఇవ్వడంలో వివక్ష కొనసాగితే కవిత లేవనెత్తిన డిమాండ్‌కు సొంత పార్టీలోనే మద్దతు లేదన్న అపవాదును మూటగట్టుకున్నది

### గెలుపా - మహిళా సాధికారతా ఏది ముఖ్యం.?

ఒకవైపు విజయావకాశాలు, మరోవైపు మహిళా సాధికారత, ఈ రెండింటిలో బీఆర్ఎస్ దేనికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుందనేది మొదటి జాబితాతో తేలిపోయింది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి అడుగేయడం పార్టీకి ప్రధానమైన అంశం. మహిళల సాధికారత గురించి గొప్పగా నినాదాలు ఇచ్చే పార్టీ దానిని ఆచరణలో పెట్టక పోవడం బీఆర్ఎస్ పార్టీకి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమనే విమర్శలు వినిపిస్తున్నాయి. గెలుపు, మహిళా సాధికారత, ఈ రెండు అంశాల్లో బీఆర్ఎస్ అధినేత గెలుపుకే ప్రాధాన్యం ఇవ్వగా పార్టీ అధినేతపై మహిళలకు తగిన అవకాశాలు కల్పించాలంటు కవిత ఒత్తిడి తెవడంలో పూర్తిగా విఫలం చెందారనడంలో అనుమానం లేదు. ఇదిలా ఉండగా ఐమరికొన్ని నెలల్లో జరగనున్న ఎన్నికల నేఫధ్యంలో బీఆర్ఎస్ విధానానికి, కవిత లేవనెత్తిన అంశం కీలకంగా మారనుంది.

# బంగారు తెలంగాణ లక్ష్యంగా అభివృద్ధి

**- జగనామలో హ్యాట్రిక్ సాధిస్తానన్న ముత్తిరెడ్డి**

**జనగామ:** సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయంగా ప్రభుత్వ ఫలాలు అందేలా సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు.

పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చి దిద్దాలన్న సంకల్పంతో సీఎం ముందుకు సాగుతున్నారన్నారు. మరోమారు తాను ఎమ్మెల్యేగా గెలుస్తానని, తరకు వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్న పల్లా వర్గం ఆటుల సాగవన్నారు. ఈ మేరకు ఆయన హైదరాబాద్‌లో ఎమ్మెల్సీకవితను కలిసేందుకు వెళ్లారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్‌గా నిలుస్తోందని ఈ సందర్భంగా ముత్తిరెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే కెసిఆర్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అందులో భాగంగానే వ్యక్తిగతంగా కాకుండా ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదన్నారు. అందుకే ప్రజలు సీఎం కేసీఆర్ పాలనకు బ్రహ్మరథం పట్టి స్వచ్ఛందంగా తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరుతున్నారని, అది చూసి జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు అర్థరహిత విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. పని చేసే నాయకులకే ప్రజలు పట్టం కడుతారని, ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. నాలుగేళ్ల తెలంగాణ ప్రభుత్వ హయాంలో కరంటు కోసం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయంటూ, తాగునీరు, సాగునీరు, లోవోల్టేజీ, ఎరువులు దొరకడం లేదంటూ ఎక్కడా రోడ్డెక్కలేదన్నారు. ఉనికి కోసం ప్రతిపక్ష నాయకులు చౌకబారు ప్రకటనలు చేస్తున్నారని, వాటిని మానుకోవాలని సూచించారు. పొన్నాల లక్ష్మయ్య ఒక్క చెరువును నింపిన దాఖలా ఉందా అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లకే దశలవారీగా గోదావరి జలాలతో అన్ని చెరువలు నింపుతున్నామన్నారు.

# కమ్యూనిస్టులకు షాకిచ్చిన కేసీఆర్

**- పొత్తులపై మునుగోడు ఎన్నికలప్పటి మాటలన్నీ ఉత్తుత్తివే**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం కేసీఆర్ కమ్యూనిస్టులకు షాకి ఇచ్చారు. వారు పెట్టుకున్న పొత్తుల ఆశలను చిదిమేశారు. మునుగోడు ఉపఎన్నికల సమయంలో కమ్యూనిస్టులతో పొత్తులు పెట్టుకున్నారు. ఆ పార్టీకి ఆ నియోజకవర్గంలో సాలిడ్ ఓటు బ్యాంక్ ఉండటంతో కమ్యూనిస్టు నేతల్ని ప్రగతి భవన్‌కు పిలిపించి చర్చలు జరిపారు. కమ్యూనిస్టుపార్టీల జాతీయ నేతల్ని కూడా ప్రగతి భవన్‌కు పిలిచారు. జాతీయ రాజకీయాల్లోనూ కలిసి చేయాలని నిర్ణయించుకున్నారు. మునుగోడులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో.. కమ్యూనిస్టులతో బంధం ఈ ఒక్క ఉపఎన్నికతో ఆగని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ కలిసి పోటీ చేస్తామని ప్రకటించారు. మునుగోడు ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. అయితే ఆ తర్వాత కమ్యూనిస్టులతో కమ్యూనికేషన్ ను కేసీఆర్ నిలిపివేశారు. ఈ అంశంపై కమ్యూనిస్టుపార్టీ నేతలు కనీ సం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు కూడా. మారిన రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టులతో పొత్తు వద్దని కేసీఆర్ అనుకున్నట్లుగా తెలుస్తోంది. మునుగోడు ఉప ఎన్నికల్లో ఆనాడు ఉన్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అధినేత కేసీఆర్ నుంచి పిలుపును అందుకున్నారని గులాబీ వర్గాలు తెలుపుతున్నాయి. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొందడం వెనుక సీపీఐ, సీపీఎం ఓట్లే కారణమన్న అభిప్రాయాన్ని అన్ని పార్టీల నేతలు వ్యక్తం చేశారు. బీజేపీ నుంచి పోటీ చేసిన అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం తన ఓటమికి ప్రధాన కారణం కమ్యూనిస్టులే అని బహిరంగంగా ప్రకటించారు. అయితే సాధారణ ఎన్నికల్లో కమ్యూనిస్టులతో పొత్తులు పెట్టుకుంటే చెరో రెండు, మూడు సీట్లు అయినా ఇవ్వాల్సి వస్తుందని ఆ సీట్లు త్యాగం చేయడం కష్టమని కేసీఆర్ నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. దక్షిణ తెలంగాణను దృష్టిలో పెట్టుకొని అధినేత కేసీఆర్ కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు పెట్టుకుంటారనే చర్చ ఇటీవల జరిగింది. సీపీఐ, సీపీఎం పార్టీలకు నమ్మకమైన ఓటు బ్యాంక్ ఉంటుంది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కాంగ్రెస్ ప్రభావం చూపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. ఖమ్మం జిల్లాలో గత రెండు ఎన్నికల్లోనూ ఒక్క సీటు కంటే ఎక్కువ దక్కించకోలేకపోయారు. అక్కడ తక్కువలో తక్కువగా ప్రతి నియోజకవర్గంలో 5 వేల వరకు ఓట్లు ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు ఉన్నాయి. ఈ ఓట్లు గెలుపోటముల్ని తేలుస్తాయని ఖచ్చితంగా కమ్యూనిస్టులతో పొత్తులు ఉంటాయని అనుకున్నారు. కాని ఈ సారి కూడా ఒంటరి పోటీకే మొగ్గ చూపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హ్యాండివ్వడంతో ఇప్పుడు కమ్యూనిస్టులు ఏం చేస్తారనేది సస్పెన్స్ గామరింది. వారు జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో భాగంగా ఉన్నారు. కాంగ్రెస్ అందులో ప్రధాన భాగస్వామ్యపక్షం. కమ్యూనిస్టుల ఓట్లు కాంగ్రెస్‌కు మేలు చేస్తాయి. దేశవ్యాప్తంగా ఇండియా కూటమి పార్టీలు సీట్ల సర్దుబాటు చేసుకోవాలనుకుంటున్నాయి. దీంతో కమ్యూనిస్టులు.. కాంగ్రెస్ తో వెళ్లే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# రెండు చోట్ల కేసీఆర్ పోటీ కవిత కోసమేనా?

**- వ్యూహాత్మకమా? రక్షణాత్మకమా?**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న గజ్వేల్‌తోపాటు నిజామాబాద్ జిల్లా కామారెడ్డి నుంచి కూడా బరిలో దిగుతానని ప్రకటించారు. ప్రగతి భవన్‌లో సోమవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సమావేశంలో 115 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఖానాపూర్, బోథ్, స్టేషన్ ఘన్‌పూర్, భద్రాచలం, ఉప్పల్, వైరా, వేములవాడలో అభ్యర్థులను మార్చారు.

### భయమా.. జాగ్రత్తా.?

గజ్వేల్‌లో కేసీఆర్‌ను ఓడిస్తామని ప్రతిపక్షాలు బలంగా చెబుతున్నాయి. గత ఎన్నికల్లో కేసీఆర్ టీడీపీ అభ్యర్థి వంటేరు ప్రతాపరెడ్డిపై 19 వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి మూడోస్థానానికి పరిమితం అయ్యారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ నుంచి ఒకరే బరిలో దిగనున్నారు. దీంతో ఆశించినంత మెజార్టీ రాదనే కారణంతోనే కేసీఆర్ కామారెడ్డి నుంచి కూడా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. మరోవైపు హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ కూడా గజ్వేల్ నుంచి పోటీకి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కేసీఆర్‌ను హుజూరాబాద్‌లో ఓడించానని, వచ్చే ఎన్నికల్లో గజ్వేల్‌లోనే ఓడిస్తానని సవాల్ చేశారు. దీంతో ఈటల సత్తా తెలిసిన కేసీఆర్ గజ్వేల్‌తోపాటు కామారెడ్డిలో పోటీ చేయాలని నిర్ణయించారని తెలుస్తోంది.

### బిడ్డ కోసం కావొచ్చు

కేసీఆర్ రెండు చోట్ల నుంచి పోటీ చేయడంపై మరో ప్రచారం కూడా తెరపైకి వచ్చింది. నిజాబాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్ కూతురు కవిత ఘోరంగా ఓడిపోయారు. 70 వేల ఓట్ల పైచిలుకు మెజారిటీతో బీజేపీ అభ్యర్థి అర్వింద్ గెలిచారు. దీంతో ఈసారి అలాంటి పరిస్థితి కూడా రావొద్దని, ఈసారి తన కూతురును ఓలాగైనా గెలిపించాలనే ఉద్దేశంతో కేసీఆర్ తన కూతురు సొంత జిల్లా అయిన నిజామాబాద్ జిల్లా నుంచి బరిలో దిగాలని నిర్ణయించారని పార్టీ నేతలు చెబుతున్నారు.

### ప్రచారంపై బీఆర్ఎస్ ఆశాభావం

ఇదిలా ఉంటే కేసీఆర్ రెండు చోట్ల పోటీ చేయడం వలన తమ పార్టీకి విస్తృత ప్రచారం లభిస్తుందని ఉమ్మడి మెదక్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల నేతలు ఆశిస్తున్నారు.

ఇదిలా ఉంటే రెండు చోట్ల నుంచి పోటీ చేయడం కేసీఆర్‌కు కొత్తేం కదు. కేసీఆర్ గత ఎన్నికల్లో గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా, మెదక్ నుంచి ఎంపీగా గెలుపొందారు. తర్వాత ఎంపీ పదవికి రాజీనామా చేశారు. 2004 ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా, సిద్ధిపేట ఎమ్మెల్యేగా కేసీఆర్ విజయం సాధించారు.

# కేసీఆర్ రాజ్యం.. వ్యతిరేకంగా రాస్తే ఇండ్లు ఇవ్వం

- వాస్తవాలు రాసే జర్నలిస్టులపై కేసీఆర్ ఆగ్రహం
- తప్పులు చేసిన పొగడ్తలతో ముంచాలా.? అదే జర్నలిజమా
- జర్నలిస్టులకు వార్తలు ఎలా రాయాలో చెబుతున్న ఏకైక ముఖ్యమంత్రి
- కేసిఆర్ దృష్టిలో జర్నలిస్టులు అంటే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల
- కేసిఆర్ వాక్యాలను తీవ్రంగా ఖండించిన టీజేఎస్ఎస్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వానికి, బీఆర్ఎస్ వ్యతిరేకంగా వార్తలు రాసిన జర్నలిస్టులకి ఇళ్లు ఇవ్వం.ముఖ్యమంత్రి కేసీఆర్ కొన్ని మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దేశంలోనే ఒక గుర్తింపును సొంతం చేసుకుందని, అలాంటి ప్రభుత్వంపై వ్యతిరేక వార్తలు రాసే జర్నలిస్టులకు ప్రభుత్వ ఇళ్లు ఇవ్వబోమని తేల్చి చెప్పారు. వచ్చే ఎన్నికల కోసం బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి విడత జాబితాను విడుదల చేసిన సందర్భంగా సీఎం కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై స్పందిస్తూ ప్రభుత్వానికి, బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా రాసిన వార్తా పత్రికలు, ఛానళ్లకు సంబంధించిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వబోమని స్పష్టం చేశారు. కొన్ని కుల, గుల పత్రికలు, ఛానళ్లు కొన్ని ఉన్నాయని కేసీఆర్ ఎద్దేవా చేశారు. న్యూస్ పేపర్లు, ఛానళ్లు ఉంటే పర్వాలేదని వ్యూస్ పేపర్లు, ఛానళ్లు ఉంటే ఎలా అని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. గతంలో సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని ఓ పత్రిక ఫస్ట్ పేజీలో రాసిందని, ఇప్పుడు ఎకాయెకి 20 వేల కోట్లు రుణ మాఫీ చేశామని అన్నారు. ఇప్పుడు సదరు సంస్థ ముఖం ఎక్కడ పెట్టుకుంటుందని ప్రశ్నించారు. అసలు అది ఒక పేపరా.? అని దానికి వ్యాల్యూ ఉందా.? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వానికి ఇండియాలోనే బెస్ట్ గ్రోత్ ఉందని ఆర్బీఐ, నీతి అయోగ్ లాంటివే చెప్పాయని గుర్తు చేశారు. అంతేకాక, కేంద్ర ప్రభుత్వమే పార్లమెంటులో లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారని అన్నారు. అయిన కూడా వ్యతిరేకంగా రాయడం ఏంటని ప్రశ్నించారు. విజ్ఞత ఉన్న ఎవరికైనా సిగ్గ అనిపిస్తుందని అలా రాయచ్చా.? అని సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కేసిఆర్ వ్యాఖ్యలను ఖండించిన టీజీఎస్ఎస్..

ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టులకు ఇండ్లు ఇవ్వమని చేసిన వ్యాఖ్యలపై టీజేఎస్ఎస్ తీవ్రంగా ఖండించింది. జర్నలిస్టులు ఎప్పుడు వాస్తవాలు రాస్తారని వాటిని జీవించుకోలేక కేసీఆర్ ఇలా మాట్లాడడం బాధాకరమన్నారు. పార్టీ కార్యకర్తలకు విధి విధానాలు నేర్పుకోవచ్చు కానీ జర్నలిస్టులకు విధివిధానాలు నేర్పడం ఎవరి తరం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలు రాస్తే బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక్క ఎమ్మెల్యే కూడా ప్రజాక్షేత్రంలో తిరగలేరని ఇది గుర్తించుకోవాలని తెలిపారు. జర్నలిస్టుల ఆశీర్వాదం బీఆర్ఎస్ పార్టీకి ఉన్నది కాబట్టే రెండు సార్లు అధికారంలోకి వచ్చిందని ఒకవేళ జర్నలిస్టులు కండ్లు ఎర్ర చేస్తే పరిస్థితి మరోలాగా ఉంటుందని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు కనీసం అక్రిడేషన్ కార్డులు కూడా సక్రమంగా ఇచ్చిన చరిత్ర లేదని ఇక ఎన్నికల కోసమే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఆశ చూపిస్తూ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఇలానే దళితులకు మూడెకరాలు భూమి అంటూ ఇప్పటివరకు ఇచ్చిన సందర్భాలు లేవని జర్నలిస్టుల ఇండ్ల పరిస్థితి కూడా అంతే అని ఈ వాస్తవాలను జర్నలిస్టులు గుర్తించాలని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం సూచించింది.

# తిట్టినా సరే మైనంపల్లికే మల్కాజిగిరి

## - హరీష్ రావు అడ్రస్ లేకుండా చేస్తా

- కెసిఆర్ కుటుంబం పై మైనంపల్లి అనుచిత వ్యాఖ్యల దుమారం
- నిన్ను ఓడించి తీరతానని ఏడుకొండల వెంకటేశ్వర స్వామి పై శపథం
- మెదక్ నియోజకవర్గంను “కీప్” ల వాడుతున్నారని వ్యాఖ్యలు
- మెదక్ నియోజకవర్గ అభివృద్ధిని హరీష్ రావు అడ్డుకుంటున్నాడని ఆరోపణలు
- మీ కుటుంబ సభ్యులకే నా టికెట్లు టికెట్లు, మాకు ఇవ్వరా.?
- నేను, నా కొడుకు పోటీ చేస్తే తప్పేంటి.?
- క్రమశిక్షణ చర్యలు ఉంటాయా.?
- సస్పెండ్ చేసే అవకాశాలు ఉన్నాయా.?
- అధికార పక్షం కానీ, ప్రతిపక్షం కానీ ఇప్పటివరకు హరీష్ ని తిట్టిన దాఖలాలు లేవు
- హరీష్ రావు ని ఇంత తీవ్ర స్థాయిలో తిట్టిన ఏకైక బీఆర్ఎస్ నాయకుడు మైనంపల్లి





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలుగు రాష్ట్రాలలో మంత్రి తన్నీరు హరీష్ రావు అంటే తెలవని వ్యక్తులు లేరు. ఉమ్మడి రాష్ట్రంలో హరీష్ రావుకు ప్రత్యేక గుర్తింపు ఉండేది నియోజకవర్గ అభివృద్ధి అంటే మొదటగా గుర్తుకువచ్చేది హరీష్ రావు నియోజకవర్గం సిద్దిపేట. నిజానికి చెప్పాలంటే తెలంగాణకే ఆదర్శంగా సిద్దిపేట ని తీర్చిదిద్దిన ఘనత హరీష్ రావు దే అలాంటిది మంత్రి హరీష్ రావు ను అదే బీఆర్ఎస్ పార్టీ కి చెందిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తీవ్రస్థాయిలో దూషించడం ఆయన వ్యక్తిగతనికి సంబంధించిన అంశాలను పరోక్షంగా మాట్లాడడం తెలుగు రాష్ట్రాలలో ఒక చర్చనీయాంశంగా మారింది. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కూడా మంత్రి హరీష్ రావు తో చాలా ఆచితూచి మాట్లాడేవారు ఎందుకంటే మంత్రి హరీష్ రావు తెలంగాణలో మంచి క్రేజ్ ఉన్న నాయకుడు ఆయన అభిమానించని వారు ఉండరు అధికారపక్షమైన ప్రతిపక్షమైన హరీష్ రావు అంటే ఒక రకమైన అభిమానం చూపిస్తారు. మంత్రి హరీష్ రావు అంటే కెసిఆర్ కుటుంబమే అలాంటిది కేసీఆర్ కుటుంబాన్ని అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే టార్గెట్ చేయడం వార్నింగ్ ఇవ్వడం చూస్తుంటే మైనంపల్లి వెనక ఎవరో ఉండి ఇలా అనిపించారా.? లేక మైనంపల్లి కెసిఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేయడం ఏంటి మీ కుటుంబంలో అందరికీ టికెట్లు ఇస్తారు నాకు నా కొడుకుకి ఇస్తే తప్పేంటి అని మాట్లాడడం వెనక అంతర్యం ఏమిటి.?
తెలంగాణలో అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గం మల్కాజ్‌గిరి. అసెంబ్లీ నియోజకవర్గం కూడా అయిన మల్కాజ్‌గిరి జనరల్ స్థానం. ఇక్కడి నుంచి గత ఎన్నికల్లో వెలమ సామాజిక వర్గానికి చెందిన మైనంపల్లి హనుమంతరావు పోటీచేసి విజయం సాధించారు. ఈసారి తనతోపాటు తన కొడుకును కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయించాలని హన్మంతరావు సిద్ధమయ్యారు. ఈమేరకు కేసీఆర్‌కు ఇప్పటికే విన్నవించారు. అయితే కేసీఆర్ వారసులకు టికెట్లు లేవని చెప్పారు. కానీ కోరుట్ల స్థానాన్ని మాత్రం వారసుడికి ఇచ్చారు. అక్కడి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు స్థానంలో ఆయన తనయుడు కల్వకుంట్ల సంజయ్‌ను ప్రకటించారు.

### ఎంత తిట్టిన మైనంపల్లికే మల్కాజిగిరి..

ఇక కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించే వేళ తిరుపతిలో ఉన్న మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దైవదర్శనం తర్వాత మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాను మల్కాజ్‌గిరి నుంచి తన తనయుడు మెదక్ నుంచి పోటీ చేస్తామని ప్రకటించారు. అంతే కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లాలో హరీశ్‌రావు పెత్తనం చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. మెదక్‌ను తన కీప్‌లా చూస్తున్నాడని విమర్శించారు. హరీశ్‌రావు రబ్బరు చెప్పులు, ట్రంకు పెట్టెతో ఎలా రాజకీయాల్లోకి వచ్చాడో ఎలా ఎదిగాడో లక్ష కోట్లు ఎలా సంపాదించారో అన్నీ తెలుసన్నారు. వచ్చే ఎన్నికల్లో హరీశ్‌రావు ఓటమి తన లక్ష్యమన్నారు. అదే సమయంలో తనకు, తన కొడుకుకు బీఆర్ఎస్ టికెట్ రాకుంటే స్వతంత్రంగా పోటీ చేస్తామని ప్రకటించారు. మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చేయకుండా హరీష్ అడ్డుకుంటున్నారని ప్రత్యక్షంగా విమర్శించారు.

### ఇంత తిట్టినా.? టికెట్ ఇచ్చేశారు.

మైనంపల్లి హనుమంతరావు కేసీఆర్ మేనల్లుడు, అంటే కెసిఆర్ కుటుంబమే. రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు పై తీవ్ర ఆరోపణలు చేశారు. దుర్భాషలాడారు. అయిన కేసీఆర్ వాటిని లెక్కలోకి తీసుకోలేదు. మైనంపల్లికే టికెట్ ఇచ్చారు. అంటే తన కొడుకుకు టికెట్ లేదని మైనంపల్లికి ముందే తెలిసి ఉంటుందని, ఇందుకు హరీశ్‌రావు అడ్డుపుల్ల వేసి ఉంటాడని భావించినట్లు తెలుస్తోంది. అందేకే తిరుపతిలో తీవ్ర పదజాలంతో హరీశ్‌రావుపై మడిపడినట్లు సమాచారం. ఇక మైనంపల్లి వెలమ సామాజికవర్గం కావడంతో తన సామాజికవర్గం అభ్యర్థిని ఇప్పటికిప్పుడు మల్కాజ్‌గిరిలో తయారు చేయడం కష్టం అయినందున ఆయనకే గులాబీ బాస్ టికెట్ ఖరారుచేశారని తెలిసింది. రాజకీయంలో తిట్టినా తనిన పట్టించుకోరని తుడుచుకుపోతారన్నట్లుగా మరో ప్రచారం. అయితే కేసీఆర్ అండతోనే మైనంపల్లి హరీశ్‌రావుపై ఇంత తీవ్ర ఆరోపణలు చేశారని ప్రచారం జరుగుతోంది. ఈమేరకు బీఆర్ఎస్ భవన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. కెసిఆర్ కుటుంబ సభ్యులకు ఇంత తీవ్ర స్థాయిలో అనుచితల వ్యాఖ్యలు చేయడమే కాక వార్నింగ్ ఇచ్చిన మైనంపల్లి పై క్రమశిక్షణ చర్యలు ఉంటావా.?

### మైనంపల్లి వ్యాఖ్యలపై కేటీఆర్ సీరియస్.. మరి చర్యలు.?



ఎమ్మెల్యే అయిన మైనంపల్లి హనుమంత రావు మంత్రి హరీశ్ రావుపై చేసిన తీవ్రమైన వ్యాఖ్యలపై గట్టిగానే స్పందించారు. తిరుపతిలో మంత్రి హరీశ్ రావుపై మైనంపల్లి హనుమంతరావు చేసిన సంచలన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తన కుటుంబసభ్యుడికి టికెట్ నిరాకరించిన సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మంత్రి హరీశ్ రావుపై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను, ఎమ్మెల్యే ప్రవర్తనను తీవ్రంగా తప్పుబట్టారు కేటీఆర్. పార్టీ ప్రారంభమైనప్పటి నుంచి హరీశ్ రావు ఒక సమగ్ర వ్యవస్థాపక సభ్యుడిగా ఉన్నారని చెప్పుకొచ్చారు. పార్టీకి ఒక మూల స్తంభంగా కొనసాగుతున్న హరీశ్ రావును బీఆర్ఎస్ శ్రేణులు అందరూ అండగా ఉంటాయని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు.

# లాలాగూడ విద్యుత్ శాఖ

# ఏఈ రాజేష్ దౌర్జన్యం



- బిల్లు కట్టలేదని మీటర్ ని కార్యాలయానికి తీసుకొచ్చుకున్న వైనం
- ఏం చేసుకుంటావో చేసుకో.. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో.. అంటూ బాధితులకు బెదిరింపులు
- గతంలో పోల్ షిఫ్టింగ్ కోసం కాంట్రాక్టర్ తో 60వేలు లంచం అడిగిన ఏఈ
- స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ మందిలించిన తీరు మార్చుకొని ఏఈ రాజేష్

**తార్నాక (ప్రశ్న న్యూస్)** లాలాగూడ విద్యుత్ శాఖ ఏఈ గా రాజేష్ బాధ్యతలు చేపట్టిన నాటినుండి అతనిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. వినియోగదారులతో మర్యాదగా మాట్లాడకపోవడం వాళ్లపై దురుసుగా ప్రవర్తించడం అవసరమైతే దుర్భాషలాడడం జరుగుతుందని చాలామంది వినియోగదారులు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా విధుల పట్ల బాధ్యతారాహిత్యం వహిస్తున్నారని గతంలో ఆర్య నగర్ చెందిన ఒక మహిళ విద్యుత్ స్తంభం షిఫ్ట్ కోసం సంప్రదిస్తే 60వేలు లంచం కాంట్రాక్టర్ తో అడిగించి ఇవ్వనందుకు ఆ మహిళకు ప్రత్యక్ష నరకమే చూపించారు.

సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కూడా ఏఈ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన తీరు మార్చుకోలేదు. ఇప్పుడు మరో వివాదానికి తెరలేపాడు విద్యుత్ శాఖ నిబంధనలు తుంగలో తొక్కి విద్యుత్ బిల్లు కట్టలేదని శ్రీపూరి కాలనీకి చెందిన వినియోగదారుడి నుండి ఏకంగా మీటర్ ని తన కార్యాలయంలోకి తీసుకొని పెట్టుకున్నాడు. దానితో బాధితుడు ఏఈ తో వాగ్వాదానికి దిగడంతో ఏం చేసుకుంటావో చేసుకో.. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో.. అంటూ వినియోగదారుడు పై తిరగబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లు కట్టకుంటే మీటర్ ఎత్తుకెళ్తారా.? ఇది విద్యుత్ శాఖలో ఏ నిబంధన కింద వస్తుందని బాధితుడు ఏఈ మహేష్ కు డిఈ శ్రీధర్ కు ఫిర్యాదు చేద్దామంటే అధికారులు ఎప్పుడు ఫోన్ ఎత్తరని వాళ్లకు ఫిర్యాదు చేద్దామన్న వృధా అని ఆవేదన వ్యక్తం చేశారు.

డిఈ, ఏడిఈ ప్రోక్బలంతోనే ఏఈ వినియోగదారులపై రెచ్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులే ఇలా ప్రజలకు పై తిరగబడే అధికారిని ప్రోత్సహిస్తే ఇక వినియోగదారుల పరిస్థితి ఎంత అధ్వానంగా తయారయ్యిందో విద్యుత్ శాఖ మంత్రి కే తెలియాలి. భర్త లోను కట్టలేదని రికవరీ కింద భార్యను తీసుకెళ్తాము అన్న చందసంగ మారింది లాలాగూడ విద్యుత్ శాఖ అధికారుల తీరు. ఇప్పటికైన విద్యుత్ శాఖ మంత్రి స్పందించి లాలాగూడ ఏఈ పై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# తెలంగాణలో మద్యం అమ్మకాలపై ఈటల సెటైర్లు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ ప్రభుత్వంపై బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సెటైర్లు వేశారు. మద్యం అమ్మకాల్లో దేశంలోనే మొదటి స్థానాన్ని తెలంగాణ దక్కించుకుందని ఎద్దేవా చేశారు. వాడవాడలా మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులు కళకళలాడుతున్నాయని విమర్శించారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలో బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు చేపట్టిన ఇంటింటికీ బీజేపీ పాదయాత్ర 50 రోజులకు చేరిన నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఈటల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికల హామీలైన డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రూపాయి ఖర్చు కూడా లేకుండా వైద్య సేవలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# గోషామహల్ అభ్యర్థిని కేసీఆర్ ఎందుకు ప్రకటించలేదో చెప్పిన రాజాసింగ్!

- గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థిని ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించిన రాజాసింగ్
- మజ్లిస్ పార్టీ ఇక్కడి బీఆర్ఎస్ అభ్యర్థిని నిర్ణయిస్తుందని విమర్శ
- బీజేపీ నుండి మరోసారి తాను పోటీలో ఉంటున్నానని వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన జాబితాలో గోషామహల్ అభ్యర్థిని ఎందుకు ప్రకటించలేదని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థిని మజ్లిస్ పార్టీ నిర్ణయిస్తుందని, అందుకే ప్రకటించలేదని ఆరోపించారు. ఇక్కడి అభ్యర్థిని సీఎం కేసీఆర్ నిర్ణయించరన్నారు. 2018లోను మజ్లిస్ పార్టీయే అభ్యర్థిని నిర్ణయించిందన్నారు.తనను ఓడించేందుకు పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు చేశారన్నారు. కానీ ఈసారి కూడా బీజేపీ నుంచి తానే పోటీలో ఉంటున్నానని, హ్యాట్రిక్ కొడతానని ధీమా వ్యక్తం చేశారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి, లక్ష్మణ్ వంటి పెద్దల ఆశీర్వాదం తనకు ఉందన్నారు. నా గోషామహల్ కార్యకర్తల్లారా! సిద్ధం కండి.. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టి, బీజేపీ ప్రభుత్వాన్ని తీసుకు వద్దామన్నారు.కేసీఆర్‌లో అభద్రతా భావం కనిపిస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. అనేక సర్వేలు కేసీఆర్‌కు అనుకూలంగా లేవన్నారు. ఈ విషయం తెలిసి ముఖ్యమంత్రి కాళ్ల కింద భూమి కదిలిపోతోందన్నారు.గజ్వేల్‌లో ఓటమి భయంతోనే కేసీఆర్ రెండోస్థానం నుంచి పోటీ చేస్తున్నారని హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. ఇప్పుడు ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల్లో సగం మంది ఓడిపోవడం ఖాయమన్నారు.కేసీఆర్ అభద్రతా భావంతోనే రెండుచోట్ల నుండి పోటీ చేస్తున్నారని బీజేపీ నేత డీకే అరుణ అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో కేసీఆర్ రోజుకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ మోసాలను ప్రజలకు తాము వివరిస్తామన్నారు.

# మణిపూర్ హింసాకాండపై ‘సుప్రీం’కు నివేదికను సమర్పించిన మిట్టల్ కమిటీ..!



**మణిపూర్ (ప్రశ్న న్యూస్)** మణిపూర్ హింసాకాండపై రిటైర్డ్ జస్టిస్ గీతా మిట్టల్ కమిటీ నివేదిక సమర్పించిందని సుప్రీంకోర్టు తెలిపింది. హింసాత్మక సంఘటనకు సంబంధించి మిట్టల్ కమిటీ మూడు నివేదికలను సమర్పించిందని సుప్రీంకోర్టు వెల్లడించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను నివేదికను పరిశీలించి.. ఈ విషయంలో సహకరించాలని సర్వోన్నత న్యాయస్థానం కోరింది. మణిపూర్ హింసాకాండపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరిపిన విషయం తెలిసిందే. విచారణ సందర్భంగా ముగ్గురు మాజీ మహిళా న్యాయమూర్తులతో కూడిన కమిటీని నియమించింది. ఈ కమిటీకి మణిపూర్‌లో హింసాకాండ బాధిత ప్రజల కోసం నిర్వహిస్తున్న సహాయ, పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించి నివేదికను సమర్పించే బాధ్యతను అప్పగించింది. జమ్మూ కాశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి గీతా మిట్టల్‌ను కమిటీకి చైర్మన్‌గా నియమించారు. కమిటీలో జస్టిస్ (రిటైర్డ్) పీ జోషి, జస్టిస్ (రిటైర్డ్) ఆశా మీనన్ సైతం ఉన్నారు. కమిటీకి సహాయం అందించేందుకు, ఖర్చుల విషయంలో మార్గదర్శకాలను జారీ చేసింది. మణిపూర్‌లో క్రిమినల్ కేసుల దర్యాప్తును పర్యవేక్షించాలని మాజీ పోలీసు అధికారి దత్తాత్రే ‘దత్తా’ పద్సాల్గికర్‌కు ‘సుప్రీం’ బాధ్యతలు అప్పగించింది. కమిటీ సైతం నివేదికను త్వరలో సుప్రీంకోర్టుకు సమర్పించనున్నది. గిరిజన రిజర్వేషన్ల డిమాండ్‌పై మే 3న మణిపూర్‌లో హింస చెలరేగిన విషయం తెలిసిందే. ఈ హింసాకాండలో ఇప్పటి వరకు ప్రజలు ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588